
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States



Y. Sreedevi
Proprietor
9397137951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



సంపుటి : 23 | సంచిక : 237 | ది. 26-11-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ప్రతి ఇళ్లూ, కార్యాలయం సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కావాలి

- సోలార్ విద్యుత్ ఉత్పత్తితో వినియోగదారుడు అదనంగా ఆదాయం పొందే అవకాశం
- కేంద్ర కార్యక్రమాలైన పిఎం సూర్యఘర్, కుసుమ్ పథకాల ద్వారా గరిష్ట లబ్ది పొందాలి
- ప్రతి ప్రభుత్వ కార్యక్రమం విద్యుత్ ఉత్పత్తి చేసే కేంద్రంగా మార్చాలి:- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**రాష్ట్రంలో సౌరవిద్యుత్ కు ప్రోత్సాహంలో భాగంగా చేపట్టిన సోలరైజేషన్ కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**



**అమరావతి,నవంబర్ 25 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని ప్రతీ ఇళ్లూ, ప్రతీ కార్యాలయం సౌరశక్తిని ఒడిసిపట్టి విద్యుత్ ఉత్పత్తి - వినియోగంలో స్వావలంభన సాధించే దిశగా అడుగులు వేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రం సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కావాలని, సౌర విద్యుత్‌ను పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు అవసరమైన ప్రణాళికలు సత్వరం అమల్లోకి తేవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రానికి ఉన్న ప్రత్యేక వాతారవణ పరిస్థితుల కారణంగా సోలార్ విద్యుత్ ఉత్పత్తితో తిరుగులేని ఫలితాలు సాధించవచ్చని సిఎం అన్నారు. సోలార్ విద్యుత్ తో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించి. సోలరైజేషన్ కార్యక్రమంలో నిర్ధేసించుకున్న లక్ష్యాలను సాధించాలని ముఖ్యమంత్రి సూచించారు. తమ ఇళ్లపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా వినియోగదారుడు తమకు అవసరమైన విద్యుత్ ను ఉచితంగా పొందడమే కాకుండా....తాను వినియోగించుకోగా మిగలిన విద్యుత్ తో అదనంగా ఆదాయం పొందే పరిస్థితి రావాలని ముఖ్యమంత్రి అన్నారు. దీని కోసం ప్రజలను చైతన్య పరిచి...కేంద్ర కార్యక్రమాలైన పిఎం సూర్యఘర్, కుసుమ్ పథకాలను వారికి చేరువ చేయాలన్నారు. రాష్ట్రంలో సౌరవిద్యుత్ కు ప్రోత్సాహంలో భాగంగా చేపట్టిన సోలరైజేషన్ కార్యక్రమంపై ముఖ్యమంత్రి సచివాలయంలో చంద్రబాబు సమీక్ష చేశారు. ప్రజల ఇళ్లపై సౌరవిద్యుత్ ఉత్పత్తి, 100 శాతం సౌర విద్యుత్ గ్రామాలు ఏర్పాటు, ఎస్ సి, ఎస్ టి ఇళ్లపై 100 శాతం సోలార్ విద్యుత్ పరికరాల ఏర్పాటు, పూర్తిస్థాయి సోలరైజేషన్ లో భాగంగాకుప్పాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని చేపట్టే పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. అదే విధంగా ప్రభుత్వ కార్యాలయాలకు పూర్తి స్థాయిలో సౌరవిద్యుత్ వినియోగంలోకి తెచ్చే అంశంపైనా అధికారులు సాధ్యాసాధ్యాలను వివరించారు. కేంద్ర పథకాలు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

**భారీ ఎత్తున కేంద్ర సబ్సిడీ :** పీఎం సూర్య ఘర్ %-% ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ఈ ఏడాది ఫిబ్రవరి 13న ప్రధాని మోదీ ప్రారంభించారు. ఏడాదిలో కోటి గృహాలు ఈ పథకం పరిధిలోకి తేవాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకోగా, 30 లక్షల ఇళ్లలో ఈ పథకాన్ని మన రాష్ట్రంలో అమలు చేయాలని లక్ష్యం పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. సోలార్ రూఫ్ టాప్ అమర్చుకునే గృహ విద్యుత్ వినియోగదారులకు కేంద్రం భారీగా సబ్సిడీ ఇస్తోంది. 1 కిలో వాట్‌కి ఎస్ఆర్టీ (సోలార్ రూఫ్ టాప్ ) కి రూ. 50 వేలు ఖర్చు అవుతుండగా, రూ. 30 వేలు సబ్సిడీ రానుంది. అలాగే 2 కిలో వాట్లకు వ్యయం రూ. 1 లక్ష కాగా సబ్సిడీ రూ. 60 వేలు, 3 కిలో వాట్లకు పెట్టుబడి రూ. 1 లక్షా 45వేలు కాగా రూ. 78 వేలు సబ్సిడీ రూపంలో కేంద్రం ఇస్తుంది.

**రాష్ట్రంలో 6 లక్షల మంది రిజిస్ట్రేషన్ :** రాష్ట్రంలో ఈ పథకానికి తమ సమ్మతి తెలుపుతూ ఇప్పటివరకు 6,33,045 మంది గృహ విద్యుత్ వినియోగదారులు రిజిస్టర్ చేసుకున్నారని అధికారులు తెలిపారు. వీరిలో పిఎం సూర్య ఘర్ పథకానికి 70,110 ధరఖాస్తు చేయగా, 4,961 గృహాలపై ఇప్పటికే సోలార్ ప్యానల్స్ అమర్చడం పూర్తయ్యింది.

**కుప్పం నియోజకవర్గంలో 100% సౌర విద్యుత్ లక్ష్యం :** కుప్పం నియోజకవర్గంలో 50,314 ఇళ్లు సౌరవిద్యుత్ అమర్చేందుకు అనుకూలంగా ఉండగా, 50,312 ఇళ్ల యజమానులు తమ అంగీకారం తెలిపారు. దీంతో కుప్పం నియోజవర్గంలో 2 కోట్ల 66 లక్షల 15 వేల 521 చదరపు అడుగుల విస్తీర్ణంలో సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ఉత్పత్తికి అవకాశం లభిస్తుంది. పీఎంఎస్జీఎంబీవై కింద చేపట్టిన కుప్పం రెస్కో ప్రాజెక్టుకు మొత్తం రూ. 286 కోట్లు వ్యయం అవుతుంది. ఇందులో రూ. 172 కోట్లు కేంద్రం నుంచి సబ్సిడీ రూపంలోనే వస్తుంది. మిగిలిన రూ. 114 కోట్లను లబ్ధిదారులు రుణంగా పొందే అవకాశం ఉందని అధికారులు వివరించారు.

**ప్రభుత్వ భవనాలకు సోలార్ విద్యుత్ :** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలపైనా సౌర పలకలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వానికి 100 మెగావాట్లకు సుమారు రూ.349 కోట్ల నుంచి రూ. 379 కోట్ల వరకు విద్యుత్ బిల్లుల రూపంలో ఆదా కానుంది. లక్ష యూనిట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంతో 2,186 ప్రభుత్వ కార్యాలయాలను సోలార్ రూఫ్ టాప్స్ కోసం గుర్తించడం జరిగింది. 19,53,369 చదరపు మీటర్ల పరిధిలో సౌర విద్యుత్ పలకలు ఏర్పాటు చేస్తే ఏడాదికి 2,62,252 కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. అయితే ఇందుకు రూ. 262.25 కోట్లు వ్యయం కానుంది. ఎన్టిపిసి విద్యుత్ వ్యాపార్ నిగమ్ లిమిటెడ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టనుంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున జీఏడీ లేదా ఆర్థిక శాఖ గ్యారెంటీ ఇవ్వాలని నిర్ణయించారు.

**పేద ఎస్సీ, ఎస్టీ గృహాలకు ప్రాధాన్యత :** పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు గృహానికి నెలకు ప్రస్తుతం 200 యూనిట్ల వరకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం కింద 20.38 లక్షల గృహ వినియోగదారులు లబ్ధిపొందుతున్నారు. ఇప్పుడు ఈ గృహాలకు పీఎంఎస్జీఎంబీవై కింద సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్స్ అమర్చాలని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. అయితే 81% గృహాలకు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేందుకు వెసులుబాటు లేదు. మిగిలిన 19% గృహాలకు ఫస్ట్ ఫేజ్ కింద పీఎంఎస్జీఎంబీవై పథకాన్ని అమలు చేసే అవకాశం ఉంది ఉందని అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

**పిఎం కుసుమ్ స్కీం పథకం :** పిఎం కుసుమ్ స్కీం పథకం కింద రాష్ట్రంలో 14, 94, 453 వ్యవసాయ విద్యుత్ పంపు సెట్లకు సోలార్ ప్యానల్స్ అమర్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కుసుమ్ పథకం ద్వారా ఫేజ్ 1 కింద 3572 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.

## భారతీయ కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని నేటి తరం తెలుసుకోవాలి

- విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచేందుకు కృషి చేయండి
- ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన
- తన బాధ్యతను నెరవేర్చేందుకు శక్తి మేరకు కృషి చేస్తానన్న చాగంటి
- సచివాలయంలో చాగంటిని సన్మానించిన ముఖ్యమంత్రి



**అమరావతి,నవంబర్ 25 (వార్తాప్రభ) :** భారతీయ కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని నేటితరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మంచి చదువు, ఉద్యోగం, భవిష్య త్ తో పాటు నైతిక విలువలు కూడా అవసర మని, అప్పుడే మంచి సమాజం ఆవిష్కృతం అవుతుందని... ఆ దిశగా అందరూ కృషి చేయాలన్నారు. తనను సచివాలయంలో సోమవారం కలిసిన ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావును విద్యార్థులు, యువతలో నైతిక విలువలు పెంచేందుకు ప్రయత్నించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. నైతిక విలువలు పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని చాగంటిని కోరారు. స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీల్లో ప్రవచనాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతలో మంచిని పెంచే ప్రయత్నం చేయొచ్చని అన్నారు. ప్రపంచంలో మరే దేశానికి లేని ఉన్నతమైన సంస్కృతి, సాంప్రదాయాలు మన సొంతం అని... వాటిని ఈ తరానికి, భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు.

## జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తా..

- అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కృషి
- గౌరవ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. జి.లక్ష్మీశ





**విజయవాడ, నవంబర్ 25 (వార్తాప్రభ) :** అత్యంత కీలకమైన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం చాలా ఆనందంగా ఉందని.. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషిచేస్తానని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం ఉదయం డా. జి.లక్ష్మీశ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్‌కు వేద పండితులు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌గా అవకాశమిచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ఉపముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాకు గతంలో కలెక్టర్లుగా పనిచేసిన వారి బాటలో నడుస్తూ, ప్రజాప్రతినిధుల సహకారంతో, అధికారుల సమన్వయంతో జిల్లాను అన్ని విధాలా ప్రగతి దిశగా నడిపించేందుకు కృషిచేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా, ప్రణాళికాయుతంగా పనిచేస్తూ, సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాల అమల్లో జిల్లా ముందు వరుసలో నిలిచేలా కృషిచేయనున్నట్లు వెల్లడించారు. కలెక్టర్ లక్ష్మీశకు జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాసరెడ్డి, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర సంఘ ప్రతినిధులు ఆర్వీ రోహిణీదేవి, జాహ్నవి, సూర్యారావు, జిల్లా సంఘ ప్రతినిధులు డి.శ్రీనివాస్, రామకృష్ణ, అప్పారావు, రవి, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎస్వీ మోహనరావు, డివిజనల్ పీఆర్వో కె.రవి, ఏపీఆర్వో వీవీ ప్రసాద్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏనుగులు పొలాల వైపు రాకుండా కందకాలు తవ్వే పనులు వేగవంతం చేయాలి

- ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయండి
- అటవీ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షలో ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్



**విజయవాడ,నవంబర్ 25 (వార్తాప్రభ) :** వన్య ప్రాణులు పంటలను నాశనం చేయడం, ఈ క్రమంలో కొందరు ప్రాణాలు కోల్పోతుండటం ఓ వైపు... మరో వైపు పొలాల దగ్గర వేసుకున్న విద్యుత్ కంచెలకు వన్య ప్రాణులు చనిపోతున్న క్రమంలో ప్రజల జీవనోపాధులకు, ప్రాణాలకు విఘాతం లేకుండా వన్య ప్రాణులను కాపాడుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అటవీ శాఖ ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏనుగులు వ్యవసాయ భూముల్లోకి రాకుండా కందకాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సహకారంతో ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేసి ఆ పథకం ద్వారా ఈ పనులను చేపట్టాలని స్పష్టం చేశారు. సోమవారం మధ్యాహ్నం అటవీ శాఖ ఉన్నతాధికారులతో వన్య ప్రాణుల సంరక్షణపై సమీక్షించారు. చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఎ.కె.నాయక్ ఇటీవల చిత్తూరు జిల్లాలో ఒక ఏనుగు విద్యుత్ షాక్ తో చనిపోయిన ఘటనను వివరిస్తూ ఏనుగులు కుప్పం నుంచి శేషాచలం కొండల వైపు కదులుతూ వ్యవసాయ భూముల్లోకి రావడంతో ఈ ఘటన జరిగిందని తెలిపారు. ప్రస్తుతం 123 ఏనుగులు కుప్పం, పలమనేరు, చిత్తూరు అటవీ రేంజ్‌ల గుండా సంచరిస్తున్నాయి. ఈ ఏనుగులు రిజర్వ్ ఫారెస్టుల సమీపంలోని వ్యవసాయ భూముల్లోకి ప్రవేశిస్తూ ఉండటంతో పంట నష్టంతోపాటు మనుషుల-వన్యప్రాణుల ఘర్షణలకు దారి తీస్తోందని పీసీసీఎఫ్, ఫారెస్ట్ ఫోర్స్ అధికారి శ్రీ చిరంజీవి చౌదరి వివరించారు. అంతేకాకుండా పార్వతీపురం మన్యం జిల్లాలో 7 ఏనుగులు ఒక గుంపుగా.. మరో 4 ఏనుగులు ఇంకో గుంపుగా కూడా సంచరిస్తున్నాయని తెలిపారు. అడిషనల్ పీసీసీఎఫ్ వైల్డ్‌లైఫ్ డాక్టర్ శాంతి ప్రియా పాండే మాట్లాడుతూ దాదాపు 50 మంది శిక్షణ పొందిన ఎలిఫెంట్ ట్రాకర్స్, బేస్‌క్యాంప్ వాచర్లతో సహా అటవీ సిబ్బంది ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని.. సంఘర్షణలను నివారించడానికి జంతువులను అడవులలోకి తిరిగి పంపించే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ లైన్లను ఇన్సులేట్ చేసి తద్వారా వన్యప్రాణులకు.. ముఖ్యంగా ఏనుగులు ఎక్కువగా ఉండే మండలాల్లో విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదాన్ని నివారించడానికి తక్షణం చర్యలు చేపట్టాలని సూచించారు. అటవీ అధికారులు రూపొందించిన సోలార్ కంచెలను వేలాడదీసే వినూత్న పరిష్కార మార్గాలను అమలు చేయాలన్నారు. రైతుల ప్రాణాలతోపాటు, వన్యప్రాణుల రక్షణకోసం చేపట్టాల్సిన చర్యలపై నిపుణులతో చర్చించాలని ఆదేశించారు. ప్రజలను రక్షించడంతోపాటు వన్యప్రాణుల భద్రతను చూడటంలో రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు

## యువతీ, యువకులు సోషల్ మీడియాలో మంచిని అనుసరించాలి

- నేను వ్యక్తిగతంగా సోషల్ మీడియా ఫాలోకాను
- చాలా మంది ప్రముఖులు కూడా సోషల్ మీడియాను ఫాలో అవ్వరు
- సమాచార పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణ శాఖ ల మంత్రి కొలుసు పార్థసారధి






**విజయవాడ,నవంబర్ 25 (వార్తాప్రభ) :** యువతీ, యువకులు సోషల్ మీడియాలో ఉన్న చెడు వైపు వెళ్లకుండా మంచిని అనుసరిస్తూ తమ జీవితాలను సన్మార్గంలో తీర్చి దిద్దుకోవాలని సమాచార పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. ఎస్ఆర్ఆర్ మరియు సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాలలో సోమవారం ఏర్పాటు చేసిన సోషల్ మీడియా దుర్వినియోగం మరియు బాధ్యులు కావటంపై అవగాహన కల్పించడం, సైబర్ బెదిరింపు మరియు వాటి ప్రభావంపై అవగాహన పై ఏర్పాటు చేసిన వర్క్ షాప్ కు సమాచార పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సోషల్ మీడియా దుర్వినియోగంపై యువతలో అవగాహన కల్పించాలన్నారు. ఒక్కోసారి నాకే వ్యక్తిగతం స్మార్ట్ ఫోన్ ను తీసి పారెయ్యాలనిపిస్తుందన్నారు... దీనివల్ల మానవ సంబంధాలు చాలా దెబ్బతింటున్నాయన్నారు.. గతంలో కుటుంబమంతా కలసి ఎంతో ఆనందంగా గడిపేపేవాళ్లమని, ఇప్పుడు ఎవరి రూముల్లో వారు స్మార్ట్ ఫోన్ తో ఉండటానికి ఇష్టపడుతున్నామన్నారు.. అంతేకాకుండా మానవ సంబంధాలు బలహీనపడుతున్నాయన్నారు.. మనకు తెలియకుండానే మనం సోషల్ మీడియాకి ఎడిక్ట్ అయిపోతున్నామన్నారు.. ఒకసారి నాకే మా అబ్బాయి గురించి ఫేక్ వార్త రాగా ఆ ప్రయత్నాన్ని నేను గట్టిగా తిప్పికొట్టానన్నారు.. అదేవిధంగా ఇటీవల నా నియోజకవర్గంలో రిటైర్డ్ అయిన ఒక నర్సు అకౌంట్ లోంచి దాదాపు రూ. 40 లక్షలు సైబర్ నేరగాళ్లు దోచుకున్నారన్నారు.. ఏలూరు ఎస్పీ ఆధ్వర్యంలో వేగంగా విచారణ జరుగుతుందన్నారు.. అదేవిధంగా సూరత్ లో ఒక వ్యాపారి కుమార్డు గురించి ఫేక్ న్యూస్ చెప్పి దోచుకోవాలని చూశారు కాని వ్యాపారి అప్రమత్తంగా ఉండటంతో సైబర్ నేరగాళ్లు ఏమీ చేయలేకపోయారన్నారు. యువతీ, యువకులు తప్పు చేసి మీ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.. కుటుంబాల మీదకు తీసుకువచ్చి ఇబ్బందిపడవద్దన్నారు. నేను వ్యక్తిగతంగా సోషల్ మీడియా చూడను, ఫాలోకాను.. కాని చాట్ జీపీటీ ను చూస్తాను.. ఏదైనా సబ్జెక్ట్ కు సంబంధించిన సమాచారం కోసం వాడతానన్నారు. సైబర్ క్రైమ్స్ పై ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా యువతీ యువకులను కాపాడాలని ఇందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి లోకేష్ సూచించారన్నారు. రాజకీయాల్లో సోషల్ మీడియా గురించి ఎక్కువగా తెలిసిన వ్యక్తి, ఎంతో దూర దృష్టితో విజనరీ ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అందుకే స్వర్ణాంధ్ర 2047 కు అడుగులు చేస్తున్నారన్నారు. రాజకీయ నాయకులు ఎక్కువగా సోషల్ మీడియాను వాడుతున్నారని, మంచి విషయాల కంటే చెడు విషయాలకే సోషల్ మీడియాను వేదికగా చేసుకుంటున్నారన్నారు. చెడు గురించి ఎక్కువగా మాట్లాడే వారికి నేడు ఆదరణ ఎక్కువగా ఉంటోందన్నారు. అలాంటి విషయాలను యువతీ, యువకలు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. యువతీ, యువకలు చెడు వైపు వెళ్లకుండా మంచి వైపు పయనించి తమ జీవితాలన సరిచేసుకునే విధంగా సోషల్ మీడియాను మలచుకోవాలన్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ను యువతీ, యువకులు విద్య, ఉపాధి, కమ్యునికేషన్ కు వేదికగా ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలను ఉపయోగించి వివిధ అంశాలపై అవగాహన పెంపొందించుకోవచ్చని, మంచి కోసం సోషల్ మీడియాలోని సమాచా రాన్ని వాడుకోవచ్చన్నారు. నాయకులు సోషల్ మీడియా ద్వారా మన ఇళ్లల్లోని మహిళలను వేధింపులకు గురిచేస్తున్నారని ముఖ్యంగా ఇందు లో మన చెల్లి, తల్లి కూడా ఉండొచ్చన్నారు. ఎన్నో దూషణలతో కూడిన ఫొటోలను పెడుతున్నారని ఇలాంటి వాటిని నేటి యువత ఖండించక పోతే సమాజం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. మన కుటుంబ సభ్యుల్ని కించపరిస్తే మనం ఏవిధంగా ఇబ్బంది పడతామో తెలిసిందేనన్నారు.

## బుడమేరు కట్టను పూర్తిగా పటిష్ఠత చేస్తాం

### “వార్తాప్రభ” కథనంతో కదిలి వచ్చిన అధికారులు

- జనవరిలో పనులు ప్రారంభించి వచ్చే సీజన్ కు పూర్తి చేస్తాం
- ప్రస్తుతం గండ్లు పడే ప్రమాదం లేదు
- జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు



**ఇబ్రహీంపట్నం,నవంబర్ 25 (వార్తాప్రభ) :** పట్టిసీమ నీటి విడుదలను నిలిపివేసిన తరువాత బుడమేరు డైవర్షన్ చానల్ కట్టను మరింత పటిష్ఠం చేసేందుకు జనవరిలో పనులు ప్రారంభించి వచ్చే సీజన్ కు పూర్తి చేస్తామని జల వనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు తెలిపారు. 'బుడమేరు.. లీకేజీలు' శీర్షికన ఆదివారం వార్తా ప్రభ లో కథనం ప్రచురితమైంది. స్పందించిన జలవనరుల శాఖ ఉన్నతాధికారులు కొండపల్లి శాంతి నగర్ వద్ద బుడమేరు డైవర్షన్ చానల్ కు చేరుకున్నారు. రెండు నెలల క్రితం పూడ్చిన గండ్లు వద్ద కట్ట కింద లీకేజీలను, అడుగు మేర కుంగిన కట్టను పరిశీలించారు. కట్ట కింద నుంచి లీకేజీల ద్వారా 10 నుంచి 15 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని అధికారులు గుర్తించారు. వెంటనే కుంగిన కట్టను గ్రావెల్ తో పూడ్పించి పొక్లెయిన్ తో చదును చేయించారు. ఈ సందర్భంగా ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. ఇటీవల వచ్చిన వరదలకు బుడమేరుకు భారీ గండ్లు పడి విజయవాడను ముంపునకు గురి చేసిన పరిస్థితిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇతర మంత్రుల పర్యవేక్షణలో రేయింబవళ్లు శ్రమించి గండ్లు పూడ్చి వేసినట్లు చెప్పారు. వరద నీటి ప్రవాహాన్ని తక్షణమే అరికట్టేందుకు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి గండ్లు పూడ్చినట్లు వివరించారు. వరద ప్రవాహ వేగాన్ని తట్టుకునేందుకు పెద్దపెద్ద బండరాళ్లు, మట్టి, గ్రావెల్ ను వినియోగించామన్నారు. ఎనిమిది వేల క్యూసెక్కుల గోదావరి నీటి నుంచి ఏడు వేల క్యూసెక్కుల నీటిని కృష్ణా డెల్టాకు మళ్లించినట్లు వివరించారు. . ఇక్కడ పరిస్థితులను తెలుసుకుని అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. బుడమేరుకు గండి పడిన ప్రదేశంలో కాకుండా అప్రోచ్ వెడల్పు తక్కువగా ఉన్న చోట దారి ఏర్పాటు చేశామని, అక్కడ లూజ్ మట్టి వల్ల అడుగు మేర కట్ట కుంగిందని, వెంటనే సరి చేశామని, దానిని కూడా పటిష్ఠం చేసేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ పరిశీలనలో కృష్ణా డెల్టా సిస్టమ్ చీఫ్ ఇంజనీర్ రాంబాబు, పోలవరం కాలువ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంప్రసాద్, బుడమేరు డైవర్షన్ చానల్ డీఈ అప్పిరెడ్డి, ఈఈ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# కోర్సుల శిక్షణ కోసం ప్రకటన!!

- నిరుద్యోగ యువతకు జీవనోపాధికై సింగరేణి సిద్ధం
- సింగరేణి ఆర్జీవన్ ఏరియా అధికార ప్రతినిధి

**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)**నిరుద్యోగ యువతకు జీవనోపాధికై సింగరేణి సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) ద్వారా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది అని ప్రకటనలో వివరాలను వెల్లడించారు ఆర్జీవన్ ఏరియా అధికార ప్రతినిధి. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో కోర్సులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్స్, ఫ్యాషన్ డిజైనింగ్ తదితర కోర్సులను ఈనెల 27వ తేదీ బుధవారం రోజున ఉదయం 10:30కు కమ్యూనిటీ హాల్ నందు సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలని సూచించారు.

## పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయి- ఎస్పి రోహిత్ రాజ్



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం,పదోన్నతితో బాధ్యతలు మరింత అధికమవుతాయని జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ అన్నారు. కొత్తగూడెం మూడో పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐగా పదోన్నతి పొందిన వెంకటరమణ సోమవారం ఎస్పి రోహిత్ రాజు ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐకు పదోన్నతి చిహ్నం స్టార్ ను భుజాలపై ఎస్పీ అలంకరించి అభినందనలు తెలియజేశారు. ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతితో బాధ్యతలు మరింత పెరుగుతాయని, విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ఉండాలని సూచించారు. సమస్యలు తెలుసుకున్న వెంటనే సంఘటనా స్థలాలకు చేరుకుని బాధితుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తూ ఉండాలని సూచించారు. నీతి నిజాయితీ గా విధులు నిర్వర్తించినప్పుడు పోలీసుల కీర్తి ప్రతిష్టలు సమాజంలో అధికమవుతాయని అన్నారు

## మహారాష్ట్ర ఫలితాలు హిందువుల ఐక్యతకు పత్రిక

### వివేకానంద నగర్ 122 డివిజన్ ప్రధాన కార్యదర్శి వై భాస్కర్ రెడ్డి

**కూకట్ పల్లి, నవంబర్24(వార్తాప్రభ):**మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో సీట్లు సాధించి అధికారంలో రాబోతున్న బిజెపి మిత్రపక్షాల కార్యకర్తలు నాయకుల కు అందరికీ శుభాకాంక్షలు. శనివారం ఈ సందర్భంగా 122 డివిజన్ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఫలితాల్లో విజయ దుందుభిని అందుకున్న భాజాప కూటమి వర్షాల కళ్ళు బయలు కమ్మయాన్ని ఆయన సంతోషం వ్యక్త ఎన్నికల సంద ర్భంగా భాజపాత్రనిత లతోపాటు దేశ ప్రధాని నరేంద్ర మోడీల క్రితం లో పలు అంశాలను లేవనెత్తి హిందువులను జాగ్రతని పరిశి అందుకే ఘనవిజయం సాధ్యమంగానే అన్నారూ.ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



### సేవాతత్పారులు గణేష్ ముదిరాజ్ అభినందనీయులు-బిజెపి నేత రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,నవంబర్ 25 (వార్తాప్రభ):**ఆర్ కే టీం అధ్యక్షు లు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శేరిలి ంగంపల్లి నియోజక వర్గం లోని పలు ప్రాంతాల్లో నివసిస్తున్న నిరు పేదలకు చలి తీవ్రత నుండి రక్షించుకోవడానికి రగ్గుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ప్రతి సంవత్సరం చలి తీవ్రత నుండి రక్షణ పొందడానికి,ఏ ఆసరా లేకుండా రైల్వే స్టేషన్ లలో, ఫూట్ పాత్ లై పడుకునే అబాగ్యులకు రగ్గుల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు ధాత గణేష్ ముదిరాజ్ తెలిపారు.ఆర్ కే వై టీమ్ సభ్యులు ఎక్కడ,ఎవరికీ ఎలాంటి ఆపద సంభవించిన ముందుండి తమ వంతు సహాయ,సహకారాలు అందించడమే తమ లక్ష్యమని అయన తెలిపారు.వేసవికాలంలో చలివేంద్రాలు,వర్షాకాలంలో గొడుగులు,చలికాలంలో దుప్పట్లు పంపిణి చేస్తూ అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్నారు. పార్టీలకతీతంగా,రాజకీయ కోణంలో కాకుండా సేవ చేయడంలో ముందుంటూ, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని గుండె గణేష్ ముదిరాజ్ తెలిపారు.రాజకీయ కోణం లో కాకుండా సేవే మార్గంగా గణేష్ ముదిరాజ్ చేస్తున్న తీరు అభినందనీయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్ అన్నారు. ప్రతీ ఒక్కరు అయన ను ఆదర్శంగా తీసుకోవాలని అభిప్రాయపడ్డాడు.అన్ని విధాలుగా గణేష్ కు అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీం సభ్యులు బిజెపి పార్టీ సీనియర్ కోంచ శివరాజ్,ముదిరాజ్,జె.రాము నరేష్,హరి,రాహుల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వహువా "ఎన్ఎస్ఎస్" వాలంటీర్!!

- క్యాంపులో ప్రతిభ కనబరిచిన గౌట్ డిగ్రీ స్టూడెంట్
- మహారాష్ట్రలో మెరిసిన ముత్యం మామిడి రాహుల్
- గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై.కిషన్ ఓజా






**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)**వహువా "ఎన్ఎస్ఎస్" వాలంటీర్ అని చప్పట్లతో అభినందనలు తెలిపారు తోటి, సీనియర్ విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం. ఈ మేరకు సోమవారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాంపులో ప్రతిభ కనబరిచిన గౌట్ డిగ్రీ స్టూడెంట్ రాహుల్ ని ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ..... మహారాష్ట్రలో మెరిసిన ముత్యం మామిడి రాహుల్ అని కొనియాడారు. తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే విధంగా పెద్దపులి, బోనాల పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రాహుల్ కళాశాల పేరును, ప్రాంత కీర్తిని నిలబెట్టారు అని ప్రశంసించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఏ.సాంబశివరావు, డాక్టర్ ఎం.నరేష్, డాక్టర్ డి.కిరణ్మయి, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ సుబ్బారావు, తిరుపతి, సబితా, శారద, శ్రీదేవి, శంకరయ్య, ఉషారాణి, రామకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్టూడెంట్స్ "బేజా" తింటున్న ప్రైవేట్ స్కూల్స్!!

- ర్యాంకుల కోసం ఒత్తిడి, మానసిక క్షోభ
- కానరాని క్రీడా మైదానాలు, పరిసరాల పరిశుభ్రం
- టాయిలెట్ల గబ్బుతో ఆసుపత్రుల పాలు
- ఎన్.హెచ్.ఆర్.ఏ.జే.ఎం. జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)**స్టూడెంట్స్ "బేజా" తింటున్న ప్రైవేట్ స్కూల్లపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఎన్.హెచ్.ఆర్.ఏ.జే.ఎం. (నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్) జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్. ఈ మేరకు సోమవారం ప్రభుత్వ విద్యాశాఖ నియమ నిబంధనలు పాటించని గోదావరిఖని, రామగుండం మండలంలో గల ప్రైవేటు పాఠశాలలపై రామగుండం మండల విద్యాధికారికి (ఎంఈఓ) లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. అనంతరం అధ్యక్షులు మీడియాతో మాట్లాడుతూ...... పాఠశాలలో ర్యాంకుల కోసం విద్యార్థులను ఒత్తిడి, మానసిక క్షోభకు గురిచేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్రైవేట్ పాఠశాలలో చూసినా కూడా కనీసం క్రీడా మైదానం కనిపించదని, పరిసరాల పరిశుభ్రం ఆ దేవుడు ఎరుగని ఆవేదన వ్యక్తం చేశారు. టాయిలెట్ల గబ్బుతో ఆసుపత్రుల పాలు అవుతున్న విద్యార్థినీ విద్యార్థులపై వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు కనీస విద్యాశాఖ నియమ నిబంధనలు పాటించడం లేదని అన్నారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని తెలిపారు. ఇకపై ప్రైవేట్ పాఠశాలలపై హ్యూమన్ రైట్స్ సంస్థ ద్వారా ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధపడుతున్నట్లు హెచ్చరికలు చేశారు. ఫిర్యాదు సమయంలో ఆ సంస్థ సభ్యులు కర్రావుల రామరాజు, ఇతరులు ఉన్నారు.

# పవర్ ఉన్నా.. లేకున్నా.. కార్మికులవైపే!!

- సమ్మెకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు
- ఎక్స్పైరీ ఐటమ్స్ దొంగ దీక్షలు కార్మికులు నమ్మరు
- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)**పవర్ ఉన్నా.. లేకున్నా.. కార్మికులవైపే నిలుస్తామని పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, రామగుండం ఎక్స్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం బసంత్ నగర్ కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ తరఫున పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు చందర్. నాయకులమని చెప్పుకొని తిరిగే ఎక్స్పైరీ ఐటమ్స్ దొంగ దీక్షలు కార్మికులు నమ్మరు అని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేతకాని తనం వలనే కార్మికులకు న్యాయం జరగడంలేదని ఆరోపించారు. యాజమాన్యం కార్మికులకు 52వేల రూపాయల బోనస్ వెంటనే చెల్లించాలని లేదంటే కార్మికుల పక్షాన పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలి

- రద్దు చేసిన రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలి
- ఎన్నికల సమయంలో ఎంఎల్ఏ ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)** పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలని,పట్టణంలో రద్దు చేసిన రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు.సోమవారం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు జెట్టి ఆనందరావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ నాయకుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎంఎల్ఏగా గెలిపిస్తే పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇవ్వడం గెలిచాక అమలు చేయకపోవడం పరిపాటిగా మారిందని,ఇప్పుడు ఉన్న శాసన సభ్యులు గతంలో 2009 లో కూడా హామీ ఇచ్చారని గుర్తుచేశారు.అదేవిదంగా పాల్వంచ పట్టణ పరిధిలో గల 727,817,444,999 సర్వే నెంబర్లలో గత ప్రభుత్వ హయాంలో రద్దు చేసిన రిజిస్ట్రేషన్లను పునరుద్దరించాలని,రిజిస్ట్రేషన్ లు నిలిచిపోవడంతో అమ్మకాలు,కోనుగులు జరగక లోన్ లు రాక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని అదేవిదంగా గెలిచాక జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తానని ప్రకటించిన హామీని,ఎన్నికలకు ముందు ఎంఎల్ఏ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో సాయి,కటికాల రంజిత్,వంగా రవిశంకర్,ఈసం మురళి తదితరులు పాల్గొన్నారు

వార్తా ప్రభ
హైదరాబాద్

# ఇండ్ల స్థలాలు జర్నలిస్టులకు మంజూరు చేయండి

మంత్రి తుమ్మల కు డీజేయూ ఆధ్వర్యంలో వినతి





**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)** భద్రాద్రి జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు వెంటనే మంజూరు అయ్యేలా చూడాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు డెమొక్రటిక్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కమిటీ కన్వీనర్ సీమకుర్తి రామకృష్ణ, కో-కన్వీనర్ అఫ్జల్ పఠాన్ వినతి పత్రం అందిచారు. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో, చానళ్ళలో రిపోర్టర్లుగా ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారన్నారని, అందులో చాలామంది పేదరికంతో ఉన్న కుటుంబాలే ఎక్కువగా ఉండగా కనీసం సొంత ఇల్లు లేక కిరాయి ఇళ్లలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులతో జర్నలిస్టులు సతమతమవుతున్నారన్నారు. సొంత ఇల్లు లేని జర్నలిస్టులకు అద్దె చెల్లించడం భారంగా మారిందని, గత ప్రభుత్వం కొత్తగూడెం జర్నలిస్ట్ ల కోసం స్థలాన్ని సేకరించినప్పటికీ ఆ స్థలాన్ని సొసైటీకి అప్పగించడంలో జాప్యం చేసిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని, ఇళ్ల స్థలాలు అందిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో, ఇందిరమ్మ రాజ్యంలోనైన జిల్లాలో అర్హులైన జర్నలిస్టులను గుర్తించి వెంటనే వారికి ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని డెమొక్రటిక్ జర్నలిస్ట్ యూనియన్ తరపున విన్నవించారు.

## విద్యుత్ అధికారి నాయక్ ను అభినందించిన చంద్రారెడ్డి



**కూకట్ పల్లి,నవంబర్ 25(వార్తాప్రభ):**విద్యుత్ ఏఈ గా బాధ్యతలు చేపట్టిన నాయక్ ను సోమవారం కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి మాజీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి కలిసి శాలువతో సత్కరించి అభినందించారు.బస్తి లో ఏర్పడే విద్యుత్ సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని చంద్రారెడ్డి నాయక్ కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆర్.భగవంత రెడ్డి,మరేళ్ల. శ్రీనివాస్,అడెపు ప్రభాకర్,మొగుళ్ల కనకా రెడ్డి,పి.శంకర్ రెడ్డి,వనం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం పై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది- అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్

### ప్రజావాణి దరఖాస్తులు - 62

**సిద్దిపేట నవంబర్ 25(వార్తాప్రభ):** సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతు....ప్రజావాణి కార్యక్రమం పై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. ఎంతో నమ్మకం తో జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలను విన్నవించుకోని పరిష్కారానికి ప్రజావాణి కి వస్తారని అంతే నమ్మకంగా అర్జిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించినచో వారికి న్యాయం చేసిన వాళ్లం అవుతామని జిల్లా అధికారులకు సూచించారు.

# నిబద్దత క్రమశిక్షణకు మారుపేరు సగరులు,సగర కులస్తుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడతా-పిఎసి చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ.



**కూకట్ పల్లి,నవంబర్ 25(వార్తాప్రభ):**అన్ని కులాల అన్ని వర్గాల శ్రేయస్సు కోసం ప్రభుత్వం పాటుపడుతోందని,నిబద్దత క్రమశిక్షణకు మారుపేరైన సగరుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటు పడతానని పిఎసి చైర్మన్ శేర్లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర్ నగర్ లో గల సగర సంగం కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు భవనం ప్రారంభోత్సవానికి స్థానిక కార్పొరేటర్ రోజా దేవి రంగారావుతో కలిసి పిఎసి చైర్మన్, శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార ప్రభుత్వం అన్ని వర్గాల అన్ని కులాల శ్రేయస్సు కోసం పాటుపడుతోందని చెప్పారు. ప్రధానంగా శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో సగర కులస్తులతో తనకు అవినాభావ సంబంధాలు ఉన్నాయని చెప్పారు. క్రమశిక్షణతో పాటు నిబద్దతతో సగర కులస్తులు వ్యవహరిస్తూ ఉంటారన్నారు. మిగతా కుల సంఘాలకు సగర సంఘ వారు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. నిరంతరం తాను నియోజకవర్గ అభివృద్ధి పైనే దృష్టి పెడతానని అందులో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నానని చెప్పారు.గత 50 ఏళ్లలో జరగని అభివృద్ధిని తాను ఎమ్మెల్యే అయిన తర్వాత చేపట్టి శేర్లింగంపల్లి నియోజకవర్గం ముఖచిత్రాన్ని అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మార్చి వేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ తనకు మద్దతు తెలిపి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రజలకు రుణపడి ఉంటూ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సగర మహిళా సంఘం వారు మహిళకు టు శిక్షణ కేంద్రానికి కుట్టు మిషన్లు ఇవ్వవలసిందిగా అభ్యర్థించగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. అలాగే సగర మహిళ భవనం నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తానని అరికెపూడి గాంధీ హామీ ఇచ్చారు. జగద్గిరిగుట్ట సగర సంగం ప్రధాన కార్యదర్శి ఆస్కానీ శ్రీనివాస్ సాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, జగద్గిరిగుట్ట సగర సంగం అధ్యక్షులు ఆస్కానీ కొండయ్య సాగర్, కోశాధికారి కొమ్ముల రాజేష్ సాగర్, సాగర సంగం రాష్ట్ర నాయకులు కే పి రామ్ సాగర్, కె.పి రాములు సాగర్, ఎం రాములు సాగర్, జి సత్యనారాయణ సాగర్ మరియు గౌరవ సలహాదారులు, సగర మహిళా సంఘం అధ్యక్షురాలు జి కుసుమసాగర్, కోశాధికారి సిహెచ్ జ్యోతి సాగర్, వార్డు కమిటీ సభ్యులు చంద్రమోహన్ సాగర్, యువజన సంఘం అధ్యక్షులు ఎం మురళి సాగర్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ శేఖర్ సాగర్, కోశాధికారి సంపత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## మహా సీఎం 26 లోగా ప్రమాణం చేయాల్సిందే !

మహారాష్ట్ర శాసనసభకు గడువు ఈ నెల 26తో ముగిసిపోతుంది. దాంతో కొత్త ప్రభుత్వం ఆ రోజు నాటికి బాధ్యతలు స్వీకరించాల్సి ఉంది. లేకపోతే రాష్ట్రపతి పాలన పెట్టాల్సిందే. ఎందుకంటే రాజ్యాంగం అనివార్యత అలా ఉంటుంది.అయితే మహారాష్ట్ర ఫలితాలు ఒక రోజు క్రితమే వెలువడ్డాయి. బంపర్ మెజారిటీతో ఎన్డీయే కూటమి గెలిచింది. 233 సీట్లు ఎన్డీయే ఖాతాలో పడ్డాయి. మరి ఇక ఎందుకు ఆలస్యం అని అంతా అనుకుంటున్నారు. కానీ అక్కడే చిక్కు వస్తోంది.ఎన్డీయే కూటమిలో ముగ్గురు మొనగాళ్ళు ఉన్నారు. ఆ ముగ్గురూ ఏకంగా సీఎం పీఠం మీదనే కన్నేశారు. శివసేనని చీల్చి బీజేపీతో జట్టు కట్టి సీఎం గా రెండేళ్ళ పాటు పాలించిన ఏక్ నాథ్ షిండే మళ్ళీ తనకే చాన్స్ కావాలని చూస్తున్నారు ఆయన పార్టీకి 57 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. తన పార్టీ ఎమ్మెల్యేలతో ఆయన ప్రత్యేకంగా సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు.ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం మళ్ళీ షిండే ముఖ్యమంత్రి కావడమే అని అంటున్నారు. ఎక్కువ సీట్లు వచ్చిన పార్టీకే సీఎం పదవి ఇవ్వాలని రూల్ ఏమీ లేదని షిండే శివసేన నేతలు అంటున్నారు. దాంతో ఎట్టి పరిస్థితుల్లోనూ సీఎం పీఠం చాన్స్ తాము వదులుకోమని చెప్పినట్లు అయిందని అంటున్నారు.ఇంకో వైపు చూస్తే సీఎం పదవి కోసమే సొంత బాబాయ్ రాజకీయ గురువు అయిన శరద్ పవార్ ని సైతం పక్కన పెట్టి పార్టీని చీల్చిన అజిత్ పవార్ చూస్తున్నారు. ఆయనకు ఉప ముఖ్యమంత్రి పదవి కొత్త కాదు, గతంలో ఎన్నో సార్లు అయ్యారు. ఈసారి మాత్రం సీఎం చాన్స్ వదులుకోకూడదని భావిస్తున్నారు. ఆయన పార్టీకి 41 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. సీఎం సీటు కనుక తమదే అయితే ఆయన శరద్ పవార్ వైపు ఉన్న ఆ పది మందిని ఈ వైపునకు తీసుకుని వచ్చేందుకు కూడా వెనకాడరు. అంటే అజిత్ పవార్ ఎమ్మెల్యేల బలం 51 అని లెక్కలోకి వేసుకోవచ్చు అని అంటున్నారు.ఇక బీజేపీకి 132 సీట్లు దక్కాయి. మ్యాజిక్ ఫిగర్ కి కేవలం 13 సీట్లు మాత్రమే తక్కువ. దాంతో మాజీ సీఎం దేవేందర్ ఫడ్నవీస్ ని సీఎం చేయాలని ఆ పార్టీ నేతలు గట్టిగా భావిస్తున్నారు ఫలితాలు రాకుండానే ఫడ్నవీస్ సీఎం అని చెప్పుకుంటున్నారు. దాంతో ఇపుడు ఆయనే సీఎం అని బల్లగుద్దుతున్నారు.దీంతో అతి పెద్ద పీట ముడి సీఎం ఎంపిక విషయంలో పడబోతోంది అని అంటున్నారు. ఈ ముగ్గురు నాయకులూ సీఎం రేసులో ఉండడంతో 2019 నాటి పరిణామాలు మళ్ళీ తలెత్తేలా ఉన్నాయని అంటున్నారు. అయితే ఈ ముగ్గురి మధ్య రాజీ కుదర్చాలీ అంటే మహా సీఎం గా కొత్త ముఖాన్ని అనూహ్యంగా తెర మీదకు తీసుకుని వస్తారని అంటున్నారు.ఆ విధంగా అందరికీ ఆమోదం అయ్యే కొత్త నేతని తెచ్చి పగ్గాలు అప్పగిస్తే అంతా కలసి సపోర్టు ఇస్తారని కూడా అంటున్నారు. మరి ఆ కొత్త ముఖం ఎవరు, యూపీలో ఆదిత్య నాథ్ యోగీలా మధ్యప్రదేశ్ లో కొత్త ముఖంగా వచ్చిన మోహన్ యాదవ్ లా తెర మీదకు ఎవరి పేరు అయినా రావచ్చు అంటున్నారు. అయితే ఆ కొత్త ముఖం బీజేపీ నుంచే వస్తారని అంటున్నారు. చూడాల్సి ఉంది ఏమి జరుగుతుందో.

## శరవేగంగా సాగుతున్న 53వ డివిజన్ పరిధిలో ఉన్న గణపతిరావు రోడ్డు డివైడర్ గ్రీనరీ సుందరీకరణ పనులు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 53వ డివిజన్ గణపతి రావు రోడ్డు డివైడర్ గ్రీనరీ సుందరీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. స్థానిక కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి సూచనలతో ఈ పనులు పరిశీలించారు.పాతబస్తీలో కూడా ఇరుకుగా ఉన్నప్పటికీ ప్రజలు కూడా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి పరిరక్షణ భాద్యత తీసుకోవాలని,ఇది మన భవిష్యత్ తరాల వారికి అవసరమని మరియు మన విజయవాడ నగరాన్ని సుందర నగరంగా, కాలుష్య రహిత నగరంగా తీర్చి దిద్దడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మహదేవు అప్పాజీరావు ఈ సందర్భంగా స్థానికును కోరారు.ఈ కార్యక్రమంలో పార్క్ సూపర్వైజర్ గర్రె రమణ, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీను, నీలిశెట్టి చెన్నకేశవరావు, కంచి బాబు, గ్రంధి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ లో 47 వ,డివిజన్ పరిధిలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ నవంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాద్ (చిన్ని ) పర్యవేక్షణ లో 47వ డివిజన్ అధ్యక్షుడు నాగోతి రామారావు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. చిట్టినగర్ కుండల మార్కెట్ ఎస్బిఐ ఎటిఎం పాయింట్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఓటర్లు స్వచ్ఛందంగా వచ్చి తెదేపా సభ్యత్వం తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో మురికిపూడి కోటేశ్వరరావు, దానబోయిన శ్రీనివాస్, వాండ్రాసి బంగారురాజు, ఏసుఘోగు జనార్ధన్, బండారు లక్ష్మణ్, ప్రభుదాసు, తమ్మిన శీను, ఏసు పోగు ఆనంద్, దుర్గారావు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువ కెరటాలు, బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తాం- మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం నవంబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)**యువతకు స్ఫూర్తిదాయకంగా “యువ కెరటాలు” కార్యక్రమం నిర్వహించనున్నట్లు రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో సోమవారం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారులతో కలిసి మంత్రి యువ కెరటాలు కార్యక్రమ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాల వల్ల నిస్తేజంగా ఉన్న యువతను చైతన్యవంతం చేయుటకు, వారిలో నూతన ఉత్సాహం ఉత్తేజం కలిగించేందుకు వారిలో స్ఫూర్తి ఆత్మ స్థైర్యం నింపేందుకు 2025 జనవరి మొదటి వారంలో యువ కెరటాలు కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో చర్చించినట్లు తెలిపారు. టూరిజం అభివృద్ధిలో భాగంగా వచ్చే ఫిబ్రవరిలో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తామన్నారు. మచిలీపట్నం పోర్టు పనులు, ఫిషింగ్ హార్బర్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, రెండు వారాలకోసారి పోర్టు పనులు సమీక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు. నగరంలో పెండింగ్ లో ఉన్న రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ యువతలో దాగివున్న సృజనాత్మకత, టాలెంట్ వెలికి తీసి వారిని ఆ దిశగా ప్రోత్సహిస్తే జీవితంలో వారు ఎదగగలరని, ఇందుకు యువకెరటాలు కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. పాఠశాల, కళాశాలల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా యువతను మోటివేట్ చేయడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇస్రో, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, సైబర్ క్రైమ్ వంటి పలు విషయాల్లో అవగాహన పెంపొందించేందుకు స్టాల్స్ ఏర్పాటు



చేయడంతో పాటు ప్రముఖులతో మోటివేషనల్ స్పీచెస్ ఇప్పించడం, జీవితంలో ఎంతో కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించిన వ్యక్తులతో స్ఫూర్తి దాయక ప్రసంగాలతో యువతలో చైతన్యం తీసుకురావడం ముఖ్య ఉద్దేశం అన్నారు. తొలుత ఈ సమావేశంలో ఆనంద్ గతంలో నిర్వహించిన యువ కెరటాలు కార్యక్రమం వివరాలు సమావేశంలో అధికారులకు వివరించారు.

**కృష్ణా తరంగ్ ఇంటర్ కాలేజీఏట్ యూత్ ఫెస్టివల్ బ్రోచర్ విడుదల చేసిన మంత్రి** కృష్ణ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో డిసెంబర్ 10 నుండి 12 వరకు విజయవాడ కేబీఎన్ కళాశాలలో నిర్వహించు కృష్ణా తరంగ్ ఇంటర్ కాలేజీఏట్ యూత్ ఫెస్టివల్ బ్రోచర్ మంత్రి ఈ సమావేశంలో విడుదల చేశారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కే శోభన్ బాబు, రెక్టార్ బసవేశ్వర రావు పాల్గొన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డి ఆర్ ఓ కె చంద్రశేఖర రావు, ఆర్డిఓ కే స్వాతి, డీఈవో పి వి జె రామారావు, డీఎస్పీ ఎండి అబ్దుల్ సుభాని, నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, టూరిజం అధికారి రామ్ లక్ష్మణ్, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# 44వ డివిజన్ వడ్డెర వారి కొండపై రు.5 లక్షలతో మెట్లు, డ్రైన్ల నిర్మాణం

● నిర్మాణ పనులను ప్రారంభించిన 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి

**విజయవాడ పశ్చిమ నవంబర్ 25:(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక 44 వ డివిజన్ నాలుగు స్తంభాల సెంటర్ వడ్డెర వారి కొండ పైన ఐదు లక్షల రూపాయల వ్యయంతో మెట్లు, డ్రైనుల నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని 44 డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి చెప్పారు. సోమవారం ఉదయం మెట్లు , డ్రైన్ల నిర్మాణ పనులను రత్నకుమారి కొబ్బరికాయ కొట్టి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రత్నకుమారి మాట్లాడుతూ స్థానిక పశ్చిమ శాసనసభ్యులు వై. సుజనా చౌదరి, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని మార్గదర్శకత్వంలో డివిజన్ అభివృద్ధికి తాము సమగ్ర చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. డివిజన్ ప్రజల సమస్యల ను ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఎంపీ కేశినేని శివనాథ్ దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే వారు ఆయా సమస్యల పరిష్కారానికి తగిన విధంగా ఆదేశాలు ఇస్తున్నారని ఆమె వివరించారు. డివిజన్ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా తాము పనిచేస్తున్నట్లు చెప్పారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ పశ్చిమ శాసనసభ్యులు వై . సుజనా చౌదరి, పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ల ఆధ్వర్యంలో విజయవాడ నగరాభివృద్ధి శరవేగంగా జరుగుతోందని చెప్పారు. దీన్లో భాగంగానే 44 డివిజన్ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బడుగు గణేష్ ,గుంజ నాగరాజు, స్థానిక పెద్దలు వీరంకి సత్యనారాయణ, వల్లపు రాము, సచివాలయం సెక్రటరీ హర్షిత



,కాంట్రాక్టర్ కుంచం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల సాధనకు పేదలు కలిసి రావాలి

● 27 న కలెక్టర్ కి వ్యక్తిగత అర్జీలు సమర్పణ:

● సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు




**విజయవాడ పశ్చిమ నవంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇళ్ల స్థలాల సాధన కోసం సీపీఐ చేపట్టిన కార్యక్రమానికి ఇళ్లు లేని పేద వర్గాలు కలిసి రావాలని సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక హనుమాన్‌పేట దాసరి భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కూటమి నేత చంద్రబాబు నాయుడు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పట్టణల్లో 2 సెంట్లు, గ్రామల్లో 3 సెంట్లు స్థలం, ఇంట నిర్మాణానికి రూ.4లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు పూర్తవుతున్న సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఇళ్ల స్థలం కేటాయించి పెరిగిన ధరలకు అనుగుణంగా ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రంలో హౌసింగ్ స్కీమ్‌లో ఈ విధంగా లబ్ధిదారులకు ఇస్తున్నట్లు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం ఒక్క సెంటు స్థలం ఇచ్చి లక్షా, 80వేల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇచ్చిందన్నారు. ఒక కుటుంబ నివసించటానికి సెంటు స్థలం సరిపోదని, ఇంటి నిర్మాణానికి లక్షా ఎనబై వేల రూపాయలు సరిపోవని సీపీఐ తరుపున వివరించినట్లు చెప్పారు. సీపీఐ చెప్పిన అంశాలను గత ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు జగనన్న కాలనీల్లో ఇల్లు కట్టుకోవాలని కోరినా ప్రభుత్వం నుంచి వచ్చే డబ్బులు సరిపోక చాలా మంది ఇల్లు కట్టుకోలేదన్నారు. చాలా మందికి కేవలం పత్రాలు మాత్రమే ఇచ్చారని, స్థలం ఎక్కడుందో చెప్పలేదన్నారు. ఆ సందర్భంగా కొంత మంది రూ.35వేలు ప్రభుత్వాన్ని చెల్లించారని తెలిపారు. అదే విధంగా 2019 ఎన్నికలో ముందు ఆనాడు ఉన్న చంద్రబాబు ప్రభుత్వం టిడ్కో ఇళ్లు కేటాయించి పత్రాలు ఇచ్చారు తప్ప ఇల్లు చూపించలేదన్నారు. ఈ విధంగా ఎన్నికల ముందు హడావిడి చేయటం కాకుండా నాలుగున్నర సంవత్సరాల్లో నిర్ధిష్ట ప్రణాళికతో ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం లబ్దిదారులను వేలాదిగా గుర్తించాలని, వారికి అనుకూలమైన ఇంటి స్థలం సేకరించాలని, ఇల్లు లేని పేదలందరికీ న్యాయం జరిగేలా చూడాలన్నారు. పేదలకు ఇంటి స్థలం కేటాయించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ప్రజలు వారి వ్యక్తిగత అర్జీలను కలెక్టర్ కార్యాలయంలో 27న సమర్పించేందుకు సన్నద్ధం కావాలని కోరారు. బుధవారం ఉదయం 10 గంటలకు విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ వద్దకు వ్యక్తిగత అర్జీలు తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో సీపీఐ విజయవాడ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, కార్యదర్శివర్గ సభ్యులు మూలి సాంబ శివ రావు,తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ, అప్పురుబోతు రాము, కొట్టు రమణారావు పాల్గొన్నారు.

# వైసీపీ నేత ఆకుల శ్రీనివాస్ కుమార్ కి పుత్ర వియోగం

**ఎంబిబిఎస్ తరువాత ఎమ్ ఎస్ చదువుతూ మానసిక వత్తిడి తో ఆత్మహత్య!**

**విజయవాడ పశ్చిమ నవంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సీనియర్ కాంగ్రెస్ నాయకులు గా సుమారు నాలుగు దశాబ్దాలుగా పాటుపడి వైసీపీ లో చేరిన ఆకుల శ్రీనివాస్ కుమార్ ని పుత్ర యోగం మానసికంగా కుంగదీసింది. డాక్టర్ చదివిన ఆయన కుమారుడు రాజ్ కుమార్ (30) గతేడాది ఉన్నత విద్య కోసం ఎమ్ ఎస్ చదువుతున్నాడు. వైద్య విధ్యతో మానసిక వత్తిడి వల్ల ఉరేసుకుని బలవన్మరణ చెందాడు.ఇంటినుంచి తన కార్యాలయానికి వెళ్లిన కుమారునికి ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోవడంతో భవానిపురం ఆకుల రాజేశ్వరరావు వీధిలోని ఆఫీసు కి వచ్చిన ఆకుల శ్రీనివాస్ కుమార్ తనవద్ద ఉన్న రెండో తాళం చెవితో ఆఫీసు లోపలకు వెళ్ళగా దుప్పటితోఫ్యాన్కు ఉరివేసుకుని వ్రేలాడుతూ రాజ్ కుమార్ కనిపించాడు. ఆయన కిందకు వచ్చి స్థానికుల సహాయంతో కిందకు దించి చికిత్సనిమిత్తం గొల్లపూడిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికితీసుకువెళ్లారు. డాక్టర్లు రాజ్ కుమార్ను పరీక్షించి అప్పటికే చనిపోయినట్టు తెలిపారు. సమాచారం తెలుసుకున్న



పోలీసులు ఆసుపత్రికి వెళ్లి వివరాలు తెలుసుకునిమృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికితరలించారు. ఆదివారం ఉదయం జరిగిన ఈ దుర్ఘటన ఆకుల శ్రీనివాస కుమార్ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నాగార్జున వీధిలోని రివర్వైన్ అపార్టుమెంట్లో ఆకుల శ్రీనివాస్ కుమార్‌భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తెతో ఉంటున్నాడు. ఇతను వ్యాపారం చేస్తూ వైసీపీలో కీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఇతని పెద్ద కుమారుడు విజయ కుమార్‌వ్యాపారం నిర్వహిస్తుండగా రెండవ కుమారుడు రాజ్ కుమార్ ఎంబీబీఎస్ చదివి, ప్రస్తుతం నిమ్రా కాలేజీలో జనరల్ సర్జన్గా పనిచేస్తున్నాడు. ఆకుల శ్రీనివాస్ కుమార్కు బ్యాంక్‌సెంటర్లోని ఆకుల రాజేశ్వరరావు వీధిలో కార్యాలయంఉంది. ఈ క్రమంలో ఆదివారం ఉదయం జరిగిన ఈ సంఘటన తెలిసిన పలువురు రాజకీయ నేతల ఆకుల శ్రీనివాస్ కుమార్ పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వైసీపీ నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,అయోధ్య రామిరెడ్డి, మల్లాది విష్ణు, దేవినేని అవినాష్, బీజేపీ నాయకులు వడ్లది మాధవరావు తదితరులతోపాటు కాంగ్రెస్, టీడీపీ, వామపక్షాల నాయకులు ఆయనకు ఫోన్ చేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంభానికి చేయూత



**విజయవాడ పశ్చిమ నవంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని48 వ సానిటరీ డివిజన్ లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు కే ఆదిలక్ష్మి ఇటీవల విధులు ముగించుకొని ఇంటికి వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడింది. కాలు ప్యాక్చర్ అవ్వడంతో ఇంట్లోనే విశ్రాంతి తీసుకొంటోంది. విషయం తెలిసిన 48వ డివిజన్ కార్పొరేటర్ అత్తులూరి ఆదిలక్ష్మి పెద్ద బాబు దంపతులు వారి కుటుంబ సభ్యులను పిలిచి 25 కేజీల బియ్యం,నిత్యావసర సరుకుల నిమిత్తం కొంత నగదు బాధితురాలి కుటుంబ సభ్యులకి సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి పెదబాబు,48 వ డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదు ను ఫీల్డ్ లో పరిశీలించి త్వరితగతిన పరిష్కారం ఇవ్వండి

● విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు




**విజయవాడ పశ్చిమ నవంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అందిన ప్రతి ఫిర్యాదును అధికారులు స్వయంగా, ఫిర్యాదు చేసిన వారి వద్దకు వెళ్లి పరిశీలించి సమస్యకు పరిష్కారం అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారము ఉదయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను చిట్టినగర్ లో ఉన్న సర్కిల్ 1,జోనల్ ఆఫీస్ లో నిర్వహించారు. ప్రజా ఫిర్యాదులను స్వీకరిస్తూ అక్కడున్న అధికారులతో సర్కిల్ 1 పరిధిలో ఉన్న సమస్యల గురించి చర్చిస్తూ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సర్కిల్ 2, 3 మరియు కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న ఫిర్యాదుల స్వీకరణను పరిశీలించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో సర్కిల్ 1 కార్యాలయంలో 2 ఫిర్యాదులు అందగా, కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో 11 ఫిర్యాదులు అందాయి. ముఖ్యంగా ఇంటి పనులు డోర్ నెంబర్ కరెక్షన్స్, అనధికార కట్టడాలు, ఆక్రమణలు, త్రాగునీటి సమస్యలు పై ప్రజలు ఫిర్యాదులు చేశారు. సర్కిల్ 1 కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కమిషనర్ తో పాటు జోనల్ కమిషనర్ 1 రమ్య కీర్తన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, ఇంచార్జ్ అసిస్టెంట్ కమిషనర్ హెలెన్, సానిటరీ సూపర్వైజర్ , టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు అసిస్టెంట్ ఇంజనీర్లు, పాల్గొన్నారు.

## శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో పోటెత్తిన భక్తులు

**ఆఖరి సోమవారం సందర్భంగా వేలాదిమంది భక్తులకు అన్నదానం**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో సి వి ఆర్ ప్లై ఓవర్ బ్రిడ్జి పశ్చిమాన కొండప్రాంతంలో ఉన్న శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం లో కార్తీక మాసం ఆఖరి సోమవారం భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి వేలాది మంది భక్తులు స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని దర్శించుకుని స్వామివారి పంచామృత తీర్థము స్వీకరించారు.ప్రాత: కాలం నుంచి స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్ర అభిషేకములు 11 ద్రవ్యములతో అభిషేక కార్యక్రమం నిర్వహించారు. అలాగే మహిళలతో దీపారాధన కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్న సమయములో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించి దర్శించుకొని స్వామివారి అనుగ్రహం పాత్రులయ్యారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు చింతలపాటి సుబ్రహ్మణ్యం, అర్చకులు చింతలపాటి పవన్ కుమార్, ఆలయ చైర్మన్ వెన్నం రజనీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చేజర్ల నూతన ఎస్ఐ గా తిరుమలరావు బాధ్యతలు స్వీకరణ



**చేజర్ల నవంబరు 25 (వార్తాప్రభ)** నూతన ఎస్ఐ గా తిరుమల రావు సోమవారం చేజర్ల పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించారు. గూడూరు టౌన్ లో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై చేర్ల మండలానికి వచ్చానంటూ తిరుమలరావు పేర్కొన్నారు. చేజర్ల మండలంకు సాధారణ బదిలీల్లో భాగంగా వచ్చారన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుంటే తన దృష్టికి తీసుకు రావాలని కోరారు.

# జగన్ తప్పు చేయకపోతే అమెరికా వెళ్లి నిరూపించుకోవాలి

- మాజీ ఆర్టీసీ ఛైర్మన్ గోనె ప్రకాశ్ రావు
- అదానీ కేసులో జగన్ తప్పించుకోలేడు
- మీడియా సమావేశంలో గోనే అదానీ, జగన్ పై సంచలన వ్యాఖ్యలు

**విజయవాడ పశ్చిమనవంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత్‌లో సోలార్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం అదానీ గ్రూప్ లంచం ఇచ్చినట్లు వస్తున్న ఆరోపణలు వాస్తవం కాకపోతే వైసిపి ఎమ్మెల్యే జగన్ అమెరికా వెళ్లి అక్కడ కోర్ట్ లో నిజం నిరూపించుకోని రావాలని మాజీ ఆర్టీసీ ఛైర్మన్ గోనె ప్రకాశ్ రావు డిమాండ్ చేశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో అమెరికా న్యూయార్క్‌లో నమోదైన అవినీతి కేసులో మాజీ సీఎం జగన్ , బిజినెస్ మెన్ గౌతమ్ అదానీ తప్పించుకోలేరంటూ మాజీ ఆర్టీసీ ఛైర్మన్ గోనె ప్రకాశ్ రావు సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదానీ ఇష్యూలో వైఎస్ జగన్ ఇరుక్కున్నారని, ఇక తప్పించుకోవటం అసాధ్యమంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికాలోని ప్రధాన పత్రికలైన వాషింగ్టన్ పోస్ట్ , న్యూయర్క్ టైమ్స్ ప్రచురితమయ్యే పరిశోధనాత్మక కథనాలకు చాలా విశ్వసనీయత వుంటుందన్నారు. తప్పులు చేసి అలాంటి పత్రికల్లో ప్రచురితమైన నాయకులకి మనుగడ వుండదని...వారి పదవులకు రాజీనామా చేయాల్సిన పరిస్థితి వుంటుందని తెలిపారు. సెకీ సంస్థతో ఒప్పందం కుంభకోణంలో జగన్ పేరు బాగా వినిపిస్తుందని, మీడియాలో రూ.1750 కోట్ల లంచం తీసుకున్నట్లు కథనాలు వస్తున్నాయన్నారు. భారత్‌లో సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో అదానీ గ్రూప్ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, జమ్ముకశ్మీర్, ఛత్తీస్‌గఢ్, ఒడిశాల్లో అప్పటి ముఖ్యమంత్రులకి లంచం ఇచ్చి ఒప్పందాలు చేసుకున్నారని పేర్కొన్నారు. అమెరికాలో అధానీ, జగన్ పై మోపబడిన అభియోగం నుంచి వారు బయట పడటం కష్టం అని స్పష్టం చేశారు. ముడుపుల కేసులో జగన్, అదానీ కంట్రీ టూ కంట్రీ ఎమ్.వో.యు కింద వారు అమెరికా వెళ్లాల్సి వుంటుందని, తప్పు చేసినట్లు రుజువు అయితే ఇద్దరు అరెస్ట్ అవుతారని వివరించారు. అలాగే ఈ నెల 30 వ తేదీన ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీను కలిసి ఈ ఇష్యూ పై లెటర్ అందించి దేశ క్షేమం దృష్ట్యా, దేశ ప్రతిష్ట దిగజారకుండా వుండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. జగన్ మోహన్ రెడ్డిని ఎవరు రక్షించలేరంటూ ఈ విషయంపై ఎవరు డిబెట్ కి వచ్చినా సిద్దమే అంటూ వైసిపి నాయకలకి చాలెంజ్ విసిరారు. రాజ్య సభ ఎంపి విజయసాయి రెడ్డి, ఎంపి పి.వి.మిధున్ రెడ్డి ఈ ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వంసంస్థ ద్వారా ఒప్పందం చేసుకున్నాము తమ కు ఎలాంటి లావాదేవీలతో సంబంధం లేదనడం విడ్డూరంగా వుందన్నారు. చేశారు. అమెరికాలోని చట్టాలు చాలా కఠినంగా వుంటాయి...తప్పు చేసిన వారు తప్పించుకోలేరు. అదానీతో పాటు తప్పు చేసిన జగన్ అమెరికా చట్టం నుంచి నాట్ స్కిప్ అన్నారు.



## రాజ్యాంగ సంవిధాన్ దివస్



**మచిలీపట్నం నవంబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)**నేడు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, మొదలైన వాటిలో భారత రాజ్యాంగ పీఠికను ఉదయం 11:30 గంటలకు సామూహికంగా చదవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలియజేశారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలను గౌరవించడం, గుర్తించడం, రాజ్యాంగాన్ని ప్రోత్సహించడం కోసం ప్రతి సంవత్సరం నవంబర్ 26న సంవిధాన్ దివస్ (రాజ్యాంగ దినోత్సవం) గా జరుపుకుంటామని తెలిపారు. భారతదేశం, ఒక సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా, రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటినుండి ప్రతి ఏడాది నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు.రాజ్యాంగ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత దృష్ట్యా, అన్ని గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్‌లు ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని తెలిపారు.ఇందుకు సంబంధించి జడ్పీ సీఈఓ, డీపీఓ, ఎంపీడీఓలు మండల స్థాయి, గ్రామపంచాయతీ స్థాయిల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రత్యేక గ్రామసభలుగా నిర్వహించాలని కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## పేదలకు భరోసా ఇస్తున్న సీఎం సహాయ నిధి

- ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహా రెడ్డి



**కనిగిరి నవంబర్ 25 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్ లో పామూరు మండలం వగ్గం పల్లి గ్రామానికి చెందిన షేక్ మీరావలి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చిన మీరావలికు సీఎం సహాయ నిధి కింద 1 లక్ష 22వేల 489 రూపాయల చెక్కును అందజేశారు. సీఎం సహాయనిధితో పేదలకు ఎంతో భరోసా వస్తుందని నియోజకవర్గంలో సోమవారం సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వివిధ గ్రామాలకు చెందిన వారికి సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, చావా సుబ్బారావు, బైరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, పాలపర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజలింగేశ్వర స్వామి కార్తీక దీపోత్సవం,లక్షపత్రి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.



**కలిదిండినవంబర్ 25 (వార్తా ప్రభ)**ఏలూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజవర్గ మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు,ఈరోజు సాయంత్రం పెటేటి నాంచారయ్య ఆహ్వానం మేరకు కలిదిండి మండలం,కోట కలిదిండి లో వేంచేసియున్న శ్రీ రాజలింగేశ్వర స్వామి కార్తీక దీపోత్సవం,లక్షపత్రి పూజ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో వడుపు భోగేశ్వరరావు,పోతురాజు లక్ష్మణరావు,మంగిన భాస్కర్,పోతురాజు హరికృష్ణ ,సమయం శ్రీను,హరే రామ్,చిన్నవరపు శ్రీనివాసరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా పిరికిపందుల సంఘానికి కొడాలి నాని, వల్లభనేని వంశీ లు అధ్యక్ష, కార్యదర్శి లు

### కొడాలి నాని, వల్లభనేని వంశీలు పదవులు, డబ్బుల కోసం కక్కుర్తి పడే వ్యక్తులు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆలిండియా పిరికిపందల సంఘానికి కొడాలి నాని వల్లభనేని వంశీలు అధ్యక్ష కార్యదర్శులని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు.గతంలో టీడీపీ నుంచి కొడాలి నాని వెళ్లిపోవడానికి డబ్బుల డీల్ ప్రధాన కారణమనిఆతర్వాత వల్లభనేని వంశీ వైసీపీ అధికారంలోకి రాగానే పార్టీ మారిపోయారని బుద్దా ఎద్దేవా చేశారు. ఆదివారం ఉదయం పాతబస్తీలో బుద్దా వెంకన్న తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుద్దా వెంకన్న వైసీపీ నాయకులపై విమర్శల బాణాలు సంధించారు.తమలాంటి ఎంతో మంది జగన్ అరాచకాలకు ఎదురొడ్డి నిబడ్డారనివైసీపీ పాలనలో అధికార మదంతో కళ్లు నెత్తికెక్కి నాని, వంశీలు నోటికొచ్చినట్లు వాగారునిజంగా మనిషి అనే వాడు ఎవడైనా ఇలా మాట్లాడతారా చంద్రబాబును విమర్శించే నైతిక అర్హత లేని వెధవలు కూడా వాగుతున్నారుమాలాగా ఒక పార్టీ, ఒక నాయకుడు అనే కమిట్ మెంట్ తో పని చేసే నైజం వారికి లేదు.వారి నోటిదూల చూసిన ప్రజలంతా చట్టప్రకారం శిక్షించాలని ప్రజలే డిమాండ్ చేస్తున్నారన్నారు.నారా భువనేశ్వరి ని కించపరిచేలా వాగిన వారికి బుద్ధి చెప్పాలిఇప్పుడు కేసుల భయంతో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.సోషల్ మీడియాలో తప్పు అయిపోయిందని బతిమాలుకుంటున్నట్లు చెబుతున్నారుఅసలు కొడాలి నాని, వంశీ అడ్రెస్ ఏది. ఎక్కడ ఉన్నారు?చంపేస్తాం, పొడిచేస్తాం అన్న వారంతా ఇప్పుడు ఎక్కడికి పారిపోయారు.మీలాగా అధికారం ఉంటే వాగటం, అధికారం పోతే పారిపోయే తత్వం మాది కాదు మీలాంటి వెధవలను చూసి పోసాని కృష్ణమురళీ కూడా అడ్డగోలుగా వాగాడు ఉచ్చనీచాలు మరచి మాట్లాడిన మాటలకు శిక్ష అనుభవించాల్సిందేఇప్పుడు రాజకీయాలు వదిలేశానంటే. చేసిన తప్పులు పోతాయా అంటూ బుద్దా ప్రశ్నించారు.చంద్రబాబు, పవన్ , బ్రాహ్మణి, ఆడవాళ్లను తిట్టిన మాటలు ఎక్కడకి పోతాయిపోసాని అసలు మనిషిలా ఎప్పుడైనా మాట్లాడాడా మేము ఎప్పుడైనా భారతిరెడ్డి గురించి మాట్లాడామాఇప్పుడు ఏదో నంగనాచి కబుర్లు చెప్పినా.. ప్రజలే మిమ్మలను ఛీ కొడుతున్నారన్నారు.వంశీ, పోసాని, కొడాలి నాని , దేవినేని అవినాష్ లు క్షమాపణకు అర్హులు కాదు.టీడీపీలో పోటీ చేసి ఓడిపోయి.. వైసీపీలో చేరగానే పార్టీ కార్యాలయంపై అవినాష్ దాడి చేయించాడుమీలాంటి వారిని కఠినంగా శిక్షిస్తేనే.. మరోసారి ఇలా మాట్లాడకుండా ఉంటారని బుద్దా వారిపై విరుచుకుపడ్డారు.మీరు ఇన్ని ప్రగల్భాలు పలికారు.. ఇప్పుడు ఏమయ్యాయి నోళ్లుదమ్ముంటే గుడివాడ, గన్నవరంలో పోటీ చేయండి ఆరోజు సవాళ్లు చేశారుగాఇప్పుడు అసలు మీరే మీ నియోజకవర్గాలు వదిలి పారిపోయారని ఎద్దేవా చేశారు.మీ బతుకులకు అసలు టిక్కెట్లు ఇచ్చింది ఎవరు.. మీరు ఈ స్థాయికి ఎలా వచ్చారో మరచిపోయారామీరంతా చంద్రబాబు ముందు బచ్చాగాళ్లు... ఇప్పుడు ఏదో వాగుతున్నారు.వెనిగండ్ల రాము చేతిలో కొడాలి నాని యాభై వేల ఓట్లతో ఓఢిపోయారువంశీ కూడా వెంకట్రావు చేతిలో యాభై వేల ఓట్లతో ఓటమి చెందాడు.చంద్రబాబు నిలబెట్టిన అభ్యర్ధుల చేతిలో గెలవలేని వాళ్లు ఆయనకు సవాల్ చేస్తారా?ఇప్పుడు రండి సవాల్ చేయండి చూద్దాం.,. అధికారం ఉంది కదా అని మదం ఎక్కి మాట్లాడారు.ఏ ముఖం పెట్టుకుని అసలు మీరు ప్రజల్లోకి వస్తారు. మేము చంద్రబాబు కోసం పని చేశాం.. పార్టీ కోసం కష్ట పడ్డాం అధికారాన్ని అడ్డం పెట్టుకుని విర్రవీగే వాడిని మగాడు అని ఎవరూ అనరు .ఇప్పుడు టీడీపీ కార్యకర్తలను టచ్ చేయండి.. మీ చేయి తీసేస్తారు వీరంతా మేక వన్నె పులులు... మీకు బుద్ధి చెప్పాల్సిందేపులి హెూర లో పులి లాగా.. వీరంతా మాటల పులులే తప్ప.. దేనికీ పనికి రారు.దమ్ముంటే రండి రా... ఇప్పుడు చూసుకుందాం.. ఎవడొస్తాడో చూస్తాంజోగి రమేష్ ఆరోజు చంద్రబాబు ఇంటికి దాడికి వస్తే.. నేను అడ్డుకున్నా కొడాలి నాని మంత్రిగా ఉన్నప్పుడే.. మీ గుడివాడ వచ్చి సవాల్ చేశానురా....మేము ప్రజల పక్షాన ఉంటాం కాబట్టే.. మాకు దమ్ము ధైర్యం ఉంది.మీలాగా పదవులు, డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తులం కాదురాపరిటాల రవి కి సంబంధించిన ఆస్తులను వల్లభనేని వంశీ కొట్టేశాడుపరిటాల శ్రీరామ్ ను కోరుతున్నా.. మీ నాన్న ఆస్తులను వంశీ నుంచి తీసుకోండని బుద్దా వెంకన్న సలహా ఇచ్చారు. నా పై దొంగ కేసులు పెట్టించాలని చూశారు.. కొన్ని చోట్ల పెట్టారు.అయినా న్యాయపరంగా మేము ఎదుర్కొన్నామే కానీ. మీలాగా పారిపోలేదు.అలాగేవెల్లంపల్లి చరిత్ర ఏమిటో విజయవాడ ప్రజలందరికీ తెలుసుమస్కా కొట్టినా, మాయ మాటలు చెప్పినా... వదిలేది లేదు చంద్రబాబు, లోకేష్ , పవన్ కళ్యాణ్, వారి ఇళ్లల్లో ఆడవాళ్లను తిట్టిన వారిని ఉపేక్షించం క్షమాణలుచెప్పినా, రాజకీయాలు నుంచి తప్పుకున్నాం అన్నా.. చట్టపరంగా శిక్షలు తప్పవు. అటువంటి వెధవలను టీడీపీ లో చేర్చుకుంటాం అంటే.. నేనే ముందు వ్యతిరేకిస్తా....మేము ఎప్పుడైనా పార్టీ నాయకులపై విమర్శలు చేశామే కానీ.. వారి ఇళ్లల్లో ఆడవాళ్లను తిట్టలేదు.మా నాయకుడు సంస్కారం నేర్పారు కాబట్టి.. రాజకీయ విమర్శలకే మేము పరిమితంమొన్నటి వరకు విర్రవీగిన వారు ఎక్కడ ఉన్నారో కూడా తెలియడం లేదునేను చెప్పిన ఈ వెధవలకు శిక్షలు పడితే.. ఇతరులకు గుణపాఠం అవుతుందని బుద్దా ఆవేశంగా మాట్లాడారు.జగన్ కు దమ్ముంటే ఇప్పుడు అమెరికా వెళ్లమనండి ఇక జీవితాంతం ఆయన తిరిగి ఏపీకి రాలేడు1750 కోట్లు అదానీ నుంచి జగన్ ముడుపులు తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యింది. ఈ అవినీతిపై అమెరికాలో కేసు నమోదైందిజగన్ అమెరికా వెళ్లే ముందే ఎయిర్ పోర్టులో చూసేందుకు వెళతాం...మళ్లీ జీవితంలో జగన్ ను చూడలేం అంటూ బుద్దా హేళన చేశారు. వైసీపీ పాలనలో అడ్డగోలుగా వాగిన వారంతా జైలుకు వెళ్లాల్సిందే.. శిక్ష అనుభవించాల్సిందే అంటూ బుద్దా బల్లగుద్ది చెప్పారు. కాగా ఇదే సమావేశంలో పాల్గొన్న తెదేపా నాయకులు మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ ఒకప్పుడు తాను బుద్దా వెంకన్న పై పోలీసులకు పిర్యాదు చేశానని ఆనాడు మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు వత్తిడి వల్లే అలా చేశానని వెల్లడించారు. ఈ సమావేశంలో తెదేపా సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# భార్యాభర్తలు ఇరువురు ఆత్మహత్య

- రైలు కిందపడి భార్య మృతి భర్తకు గాయాలు
- భార్య మృతి పై పలు అనుమానాలు.

**మచిలీపట్నం నవంబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)**దంపతులు ఇద్దరు రైలు కింద పడి ఆత్మహత్య కు పాల్పడిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యాభర్తలు ఇరువురు రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడాలని భావించినట్టు తెలుస్తోంది. అయితే ఆత్మహత్యకు పాల్పడ్డ దంపతులలో భార్య మాత్రమే చనిపోవడం భర్త గాయాలతో బయటపడటం చూస్తుంటే అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. సేకరించే వివరాలు ప్రకారం పుప్పాల గోపికృష్ణ, వాసవిని ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నారు. వీరు మచిలీపట్నం నిజాంపేటలో నివాసం ఉంటున్నారు. వీరి వివాహ జీవితంలో బాబు ,పాప ఇద్దరు సంతానం. సంవత్సరాల గడిచే కొద్దీ వైవాహిక జీవితంలో మనస్పర్ధలు ఏర్పడడంతో తరచు గొడవ పడుతూ ఉండేవారు. రెండు నెలల క్రితం భర్త గోపికృష్ణ ఆత్మహత్య చేసుకోవడానికి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నం చేసి తృటిలో ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. అయితే దంపతుల ఇద్దరిని కుటుంబ కలహాలు వెంటాడుతూనే ఉన్నాయి. రెండు రోజుల క్రితం భార్యాభర్తల మధ్య గొడవ తీవ్రస్థాయికి చేరటంతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకొని ఆత్మహత్యకు పాల్పడటం కోసం బుద్దారి పాలెం రైలు పట్టాల వద్దకు వెళ్లామని అని గోపికృష్ణ చెబుతున్నాడు.కులాంతర వివాహం ప్రేమించి పెళ్లి చేసుకున్న దంపతులు ఇరువురు ఇంటి వద్ద తరచు గొడవ పడుతూనే ఉండేవారని కుటుంబ సభ్యులు చెప్తున్నారు. ఆత్మహత్య చేసుకోవడానికి వెళ్లిన గోపికృష్ణ భార్య రైలు కిందపడి అక్కడక్కడ మృతి చెందింది భర్త గాయాలతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడు. భార్య ఆత్మహత్యను చూస్తుంటే అనేక అనుమానాలు తావిస్తున్నాయి.మృతి చెందిన వాసవి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జి ఆర్ పి పోలీసులు అనుమానాధాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు విచారణలో ఆత్మహత్య లేక హత్య అనే కోణంలో దర్యాప్తు సాగుతుందని తెలుస్తోంది. వాసవి మరణం హత్య లేక ఆత్మహత్య నిగ్గు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## నకిలీ పాసు పుస్తకాలు ఇచ్చారంటూ తహసీల్దారుకి ఫిర్యాదు



**చేజర్ల నవంబరు 25 (వార్తాప్రభ)** మండలంలోని కోటితీర్థం రెవిన్యూ గ్రామ పరిధిలోని కోటితీర్థం గ్రామస్థులు తమకు గత సంవత్సరం జరిగిన భూ పంపిణీ కార్యక్రమంలో దరఖాస్తు పట్టాలు ఇచ్చారని తమ గ్రామానికే చెందిన ఒక కాకి పెంచలయ్య తండ్రి పెంచలయ్య అను వ్యక్తి సదరు భూములకి పట్టాదారు పాసు పుస్తకములు ఇప్పిస్తానని చెప్పి తమ వద్ద డబ్బులు వసూలు చేసి నకిలీ పట్టాదారు పాసు పుస్తకములు ఇచ్చినాడని తమను మోసం చేశాడని తెలుసుకొని సదరు వ్యక్తిని నిలదీయగా " మీకు దిక్కున్న చోట చెప్పుకోమని" సమాధాన మిచ్చాడని తెలిపినారు.తమకు నకిలీ పాసు పుస్తకములు చేయించి ఇచ్చి తమను మోసం చేసిన సదరు కాకి పెంచలయ్యపై తగు చర్య తీసుకుని తమకు న్యాయం చేయవలసిందిగా కోరుతూ సదరు కోటితీర్థం గ్రామస్థులు చేజర్ల మండల తహశీల్దారుని కలిసి అర్జీ ఇచ్చినారు.

## నాగ చైత్ర జన్మదిన వేడుకలలో పాల్గొన్న దారపనేని




**కనిగిరి నవంబర్ 25 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ పరిధిలోని పోతవరం గ్రామ వాస్తవ్యులు చెనికల ఆవులయ్య, నారాయణమ్మ మనవరాలు, తాతయ్య జంపా శ్రీను, అమ్మమ్మ తిరుపతమ్మ ల మనవరాలు చెనికల నాగార్జున ధర్మపత్ని లక్ష్మి దంపతుల కుమార్తె నాగచైత్ర మొదటి జన్మదిన వేడుకలు విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ పాల్గొని చిరంజీవి నాగ చైత్ర ను అక్షింతలతో ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీలు చెనికల పెదమాల కొండయ్య, వెంగమ్మ, చెనికల చిన్న మాల కొండయ్య, శ్రీనివాసులు, నాగేశ్వరరావు, వెంకటయ్య, మానం మల్లికార్జునరావు, బొడ్డు సుధాకర్, చెనికల రామయ్య రామయ్య, మాధవ, రమణ, మనోజ్, మహేష్, శివకృష్ణ, రవి, సురేష్, వెంకటరత్నం సమస్త చెనికల వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని చిరంజీవి నాగ చైత్ర ను అక్షింతలతో ఆశీర్వదించారు.

## ఇగ్నో విద్యతో అంతర్జాతీయ ప్రమాణాలు.






**విజయవాడ పశ్చిమ నవంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం విద్యార్థులకు అందచేస్తుందని ఇగ్నో విజయవాడ ప్రాంతీయ కార్యాలయం సీనియర్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ డి ఆర్ శర్మ చెప్పారు. ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో నూతనంగా అడ్మిషన్ లు పొందుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఇండక్షన్ మీటింగ్ (కోర్సు పరిచయ కార్యక్రమం) ను ఆదివారం పాతబస్తీలోనే కేబీఎన్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శర్మ మాట్లాడుతూ ఇగ్నో సర్టిఫికేట్ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడుకుని ఉన్నదని ప్రపంచవ్యాప్తంగా లక్షల మంది విద్యార్థులు ఇగ్నో నిర్వహించే దూరవిద్య కోర్సులు ద్వారా లబ్ధి పొందుతున్నారని వివరించారు. అలాగే ఆరు మాసాలకు ఒకసారి అడ్మిషన్స్ జరుగుతుంటాయని ఆన్లైన్లో ఎవరైనా అప్లై చేసుకోవచ్చని తెలియజేశారు. అనంతరం విద్యార్థుల సందేహాలకు అయన సమాధానాలు ఇవ్వటం జరిగింది. కేబిఎన్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్. రమేష్ మాట్లాడుతూ ఇగ్నో ద్వారా సుమారు 300కు పైగా ప్రోగ్రాములు చేరువులో ఉన్నాయని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఇగ్నో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి.ప్రసాద్ బాబు, కేబీఎన్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరావు, కేబీఎన్ కాలేజీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్ శ్రీనివాసరావు ఇగ్నో కోఆర్డినేటర్ ఎన్.సాంబశివరావు, ఇగ్నో అసిస్టెంట్ కోఆర్డినేటర్ డి. పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యునిగా యాగంటి వెంకట గోపి



**విజయవాడ పశ్చిమ నవంబర్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ నెల 22,23,24 న గోరఖ్పూర్ లో జరిగిన ఏబీవీపీ 70వ జాతీయ మహాసభల్లో విజయవాడకు చెందిన టువంటి యాగంటి వెంకట గోపి ని జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నమ్మి ఇంతటి బాధ్యత అవ్పగించినందుకు అధిష్టానంకి ధన్యవాదాలు తెలియజేశారు. యాగంటి వెంకట గోపి ఇంతకుముందు ఎన్నో విద్యార్థి ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు గతంలో విజయవాడ నగర కార్యదర్శి గా మరియూ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ గా కూడా భాధ్యతలు నిర్వర్తించారు. విద్యార్థులకు ఏ సమస్య వచ్చిన ముందుండి పోరాడే తత్వం ఉన్నటువంటి వ్యక్తికి భాధ్యత ఇచ్చినందున. ఈ ఎన్నికను కార్యకర్తలు,ఆయన అభిమానులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

## వలవల చక్రపాణి చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.



**కలిదిండి నవంబర్ 25 (వార్తా ప్రభ)**ఏలూరు జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు మరియు కైకలూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు దూలం నాగేశ్వం రావు ఈ రోజు మధ్యా హ్నం కలిదిండి మండలం, కోరుకొల్లు లో వైసీపీ సీనియర్ నాయకులు వలవలచక్రపాణి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటమునకు పూల మాల వేసి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరితో వలవల నరసింహారావు(చిన్న), వలవల ప్రసాద్,వలవల గంగరాజు, వలవల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# " బీసీల హక్కుల కోసం సమరభేరి"

**పలు డిమాండ్లను ప్రతిపాదించిన బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు,మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య.**



**ఎల్బీనగర్,నవంబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో నేడు రవీంద్ర భారతిలో జరిగిన బీసీల సమరభేరి మహాసభ ఘనంగా జరిగింది. ఈ సభలో బీసీలకు రాజకీయ, విద్యా, ఆర్థిక రంగాల్లో న్యాయం చేయాలని, జనాభా ప్రకారం చట్టసభల్లో 50% రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.అతడు ప్రసంగంలో, "జనాభాలో 56% ఉన్న బీసీలకు 75 సంవత్సరాల ప్రజాస్వామ్యంలో అన్యాయం జరుగుతూనే ఉంది. రాజ్యాధికారమే బీసీల సంక్షేమానికి మార్గం. చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం లేకుండా బీసీల సమస్యలు పరిష్కారం కాబోవు. బీసీలకు విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను పెంచడం ద్వారా వారికి సమాజంలో గౌరవం పెరుగుతుంది" అని అన్నారు.ఈ సందర్భంగా ఆయన 14 కీలక తీర్మానాలను ప్రతిపాదించారు, వీటిలో కుల గణన, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, బీసీ కార్పొరేషన్ బడ్జెట్ పెంపు, విద్యా రంగంలో స్కాలర్‌షిప్పు, మరియు రాజ్యాంగ సవరణ వంటి అంశాలు ఉన్నాయి. "ప్రజాస్వామ్యం నిజమైనది కావాలంటే ప్రతి వర్గానికి వాటా ఇవ్వాలి, అప్పుడే సమగ్రత, శాంతి నెలకొంటుంది" అని కృష్ణయ్య స్పష్టం చేశారు.ఈ మహాసభలో అన్ని రాజకీయ పార్టీల నేతలు, 26 బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. "బీసీల హక్కుల కోసం మరో ఉద్యమానికి సమయం ఆసన్నమైంది" అని కృష్ణయ్య ఉద్ఘాటించారు.

# రామగుండం ఎన్టీపీసీకి అవార్డులే అవార్డులు!!

- గోవాలో ప్లాటినం, గోల్డ్ అవార్డులు స్వీకరించిన అధికారులు
- బృందానికి శుభాకాంక్షలు తెలిపిన ఆర్ఈడి కేదార్ పాండు



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం ఎన్టీపీసీకి అవార్డులే అవార్డులు. తొమ్మిదవ అపెక్స్ ఇండియా హెచ్ఆర్, సేఫ్టీ ఎక్సలెన్స్ 2024 అవార్డుల పురస్కారం శనివారం గోవాలో అందుకున్నారు ఎన్టీపిసి ఉన్నత అధికారులు. టెక్నాలజీ ఎక్సలెన్సులో ప్లాటినం, హెచ్ ఆర్ ఎక్సలెన్సులో గోల్డ్, ట్రైనింగ్ ఎక్సలెన్సులో గోల్డ్, హెల్త్ సేఫ్టీ విభాగంలో గోల్డ్ అవార్డులను రామగుండం ఎన్టీపిసి ప్రాజెక్ట్ సొంతం చేసుకున్నది. నాలుగు విభాగాలలో అవార్డులను సొంతం చేసుకోవడం పట్ల ఆర్ఈడి కేదార్ రంజన్ పాండు ఉన్నతాధికారులు, అధికారుల బృందానికి శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన అవార్డులు సొంతం చేసుకునే విధంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. వెలుగులు విరజిమ్మే ఎన్టీపిసి కంపెనీకి అపెక్స్ ఇండియా అవార్డులు రావడం పట్ల కార్మికులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేయడం కొసమెరుపు.




# మా భూమిని కబ్జా చేసి అక్రమంగా బాటనిర్మాణ చేస్తున్న వ్యక్తిపై చర్య తీసుకోవాలి

## బాధితురాలు తుమ్మ శైలజ






**తొర్రూర్ నవంబర్ 25 (వార్తా ప్రభ)** తొర్రూర్ మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన తుమ్మ శైలజ అనే వ్యక్తికి తన తల్లిదండ్రులు పసుపు కుంకుమల కింద 20 ఏళ్ల క్రితం కానాపురం గ్రామానికి వెళ్లే రహదారి పక్కన మూడు ఎకరాల భూమిని, తనకు ఇవ్వడం జరిగిందని, గత కొంతకాలంగా వ్యవసాయం చేసుకుంటూ జీవనంసాగిస్తున్నామని, తన మూడెకరాల భూమి చుట్టూ రాతి స్తంభాలు ఏర్పాటు చేసుకొని కంచ నిర్మాణం చేసుకున్నామని, ఆమె తెలిపారు, ఈనెల 17వ తారీఖున కొత్తగూడెం గ్రామానికి చెందిన దాసరి సోమిరెడ్డి అనే వ్యక్తి, తుమ్మ శైలజ భూమి నుండి అక్రమంగా రాతి స్తంభాలను తొలగించి జెసిబి డోజర్ ట్రాక్టర్లను ఏర్పాటు చేసుకొని అక్రమంగా దౌర్జన్యంతో దారి వేయడం మూలంగా నేను వెళ్లి నా పొలం నుండి అక్రమంగా దారి ఎలా వేస్తున్నావని ఎదిరించగా తన వెంట పదిమందిని పెట్టుకొని వచ్చి మాపై దాడికి దిగి నన్ను నా భర్తను మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురి చేశాడని, ఈ విషయం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో తిరిగి ఈనెల 22న మళ్లీ ఫిర్యాదు చేశానని కానీ ఎలాంటి స్పందన లేకపోవడంతో, తిరిగి తన ఇంటి వద్దకు రావడం జరిగిందని, సోమవారం ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో సోమిరెడ్డి అనే వ్యక్తి మళ్లీ డోజర్లతో జెసి బి తో నా భూమిలో మట్టి పోస్తూ రాళ్లు పోస్తూ అక్రమ దారిని నిర్మాణం చేస్తుండగా నేను 100కు డయల్ చేసి ఫిర్యాదు చేయగా పోలీసు వారు రాకముందే తప్పించుకొని పోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న అధికారులు గాని ప్రజా ప్రతినిధులు గాని ఈ అంశంపై చర్య తీసుకోకపోవడంతో మీడియా ముందు కన్నీరు మున్నీరు అయ్యారు, సోమిరెడ్డి అనే వ్యక్తి ఏ రాత్రులు ఏ పగలో మాపై దాడి చేసి మమ్ములను చంపేస్తాడని, ఆందోళన వ్యక్తం చేశారు, కావున జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ స్పందించి ఈ అంశంపై న్యాయ విచారణ చేపట్టి నా భూమి నుండి అక్రమంగా దారి నిర్మాణం చేపడుతున్న దాసరి సోమిరెడ్డి పై అతని కుటుంబీకులపై చర్య తీసుకొని, నాకు నా కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె కోరుతున్నారు.

# రెవెన్యూ అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తున్న ఎమ్మెల్యే ?

## ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి



**కూకట్ పల్లి,నవంబర్25(వార్తాప్రభ):**కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ విషయంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రెవెన్యూ అధికారులను భయపెట్టించుకుంటూ పనులు చేయించుకుంటున్నాడని, ఈ విధమైన వ్యవహారం ఎమ్మెల్యేకు తగదని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం. యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. అధికారులు చెక్కులను పంపిణీ చేసే వరకు కూడా ఎమ్మెల్యే ఆగక పోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే తన నివాసంలో విలేఖరుల సమావేశంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు విషయంలో బాలానగర్ కూకట్పల్లి తహసీల్దార్ లను మల్కాజిగిరి ఆర్డీఓ ను చెక్కులు అందజేయడంలో ఎమ్మెల్యే చేసిన బ్లాక్ మెయిల్, బెదిరింపులు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. చెక్కులు అందించడంలో అధికారులు అన్నీ సరిచేసుకుని పంపిణీ చేయాల్సిన అవసరం చాలా ఉందని, దానికి అనుగుణంగానే అధికారులు వ్యవహరించాల్సి వస్తుందని, దానికే ఏదో కొంపలు మునిగి పోయినట్లు ఎమ్మెల్యే ఉగిపోతున్నారని అన్నారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 6 నెలలకు ఒక్కసారి చెక్కులు వచ్చిన దాఖలాలు ఉన్నాయని,రికార్డులు తెప్పించుకుని చూసుకువాల్సిందిగా సూచించారు.

# ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరైన ఎల్ఓసీ అందజేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు -మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,



**జవహర్ నగర్, నవంబర్, 25:(వార్తా ప్రభ)**పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిది అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. జవహర్ నగర్ ప్రాంతానికి చెందిన నాయిని సంపత్ గౌడ్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. వైద్య చికిత్స కోసం సహాయం కోరడంతో మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, దృష్టికి తీసుకెళ్లడంలో తాను ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరైన 2,40,000/- వేల రూపాయల ఎల్ఓసీ పత్రాన్ని సోమవారం నాడు శ్రీకాంత్ యాదవ్ వారి కుటుంబసభ్యులు సంతోష్ గౌడ్ కి అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమం అందచేయాలనేది వారి లక్ష్యమని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాట్లా శ్రీనివాస్, భాస్కర్ ,యువజన నాయకులు సాయి కృష్ణ (మిట్టు ), హరీష్ రెడ్డి, బొడ్డు నవీన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేసి. తాము ఎంచుకున్న రంగంలో ఉన్నతంగా ఎదగాలి

## -బిజెపి నేత రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,నవంబర్ 25 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ప్రతి సంవత్సరం సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం ఆ ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్ ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో చేపడతారన్న విషయం మనందరికీ తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా చందానగర్ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో దాదాపు 500 మంది విద్యార్థినీ,విద్యార్థులకు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ యాజమాన్యం వారి చేతుల మీదుగా ఉచిత బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థుల కంటే ఈ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు చాలా ప్రతిభావంతులు పాఠశాల యజమాన్యం కూడా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారు పై చదువులకు వెళ్లే విధంగా మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావడానికి మెరుగైన విద్యా బోధన చేస్తున్నారని పాఠశాల యజమాన్యాన్ని అభినందించారు. ఇదేవిధంగా ఈ పాఠశాలకు భవిష్యత్తులో మా ట్రస్టు యొక్క పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని పేద విద్యార్థుల అభివృద్ధి మాధ్యమని తెలిపారు. విద్యార్థులంతా మంచి విద్యాబోధన అభ్యసించి డాక్టర్లుగా,ఇంజనీర్లుగా,ప్రజా సేవ చేసే రాజకీయ నాయకులుగా ఉన్నత స్థాయికి ఎదగాలని రవి కుమార్ యాదవ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర ప్రసాద్,నవతారెడ్డి,లక్ష్మారెడ్డి, రమేష్,రాజు శెట్టి,రామచందర్, వెంకటస్వామి రెడ్డి,రమణయ్య,శ్రీనివాస్ యాదవ్,సీతారామరాజు,రాజేష్ సత్యనారాయణ రాజు,క్రాంతి, ప్రభాకర్,మొదలగు వారు పాల్గొన్నారు.

# మూడు రోజుల వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలి



**కలువాయి నవంబర్ 25 (వార్తప్రభ)** మండలంలోని రైతు సేవా కేంద్రంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రతాప్ సమావేశం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అల్పపీడనం బలపడి, మరో రానున్న మూడు రోజులు అనగా 26, 27, 28 గాలులుతో కూడిన బారి వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు వరి నాట్లు వేసే వాళ్లు అదే విధంగా డ్రమ్ సీడర్ తో నాటు వేసే వారు వర్షాలు అనంతరం నాట్లు వేసుకోవాలని తేలియచేటమైనది. అదే విధంగా వరి నాట్లు వేసుకునే వారు. అధిక నీరు నిల్వ ఉండకుండా దారులు తీసుకోవాలని తెలిపారు. మెట్ల పైర్లు అయినటు వంటి మినుము పెసర అలసంద కంది వంటి పైర్లు వేసిన రైతులు అదిక నీరు నిల్వ ఉండకుండా లోతట్టు ప్రాంతాలలో విదిగా దారులు

# ఉత్సాహముగా కమ్మ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన







**శేరిలింగంపల్లి,నవంబర్ 25 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని మియాపూర్ డివిజన్ లో కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్తీక మాస వనభోజనాలు కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. మహిళలు ఉసిరి చెట్టు వద్ద పూజలు నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు దంపతులు పూలతో నివాళులు అర్పించారు . సాంస్కృతిక కార్యక్రమాలు సందడిగా సాగినాయి. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు కూడా సేవా కార్యక్రమంలో కొనసాగాలని. పదిమందికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. అలాగే మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు మాట్లాడుతూ విద్యా ఉపాధి రంగాల్లో అందరూ రాణించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు వీరపనేని పద్మ,రామచంద్ర, ప్రముఖ దర్శకులు పర్వతనేని రాంబాబు,పారిశ్రామికవేత్త మండవ రమేష్, కూకట్పల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే బండి రమేష్.వెంగళరావు నగర్ మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్ హెచ్ఎండిఏ అసిస్టెంట్ డైరెక్టర్ చక్రపాణి, హెచ్ఆర్ నిపుణులు గురుమూర్తి భారీగా హాజరైన కమ్మ సోదర సోదరీమణులు ఉద్దేశించి ప్రసంగించారు,మియాపూర్ కమ్మ సంఘం అధ్యక్షులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్,మియాపూర్ కమ్మ సంఘం అధ్యక్షులు లీలా ప్రసాద్,ఉపాధ్యక్షురాలు విష్ణు ప్రియ,కోశాధికారి హెచ్ చౌదరి,కార్యదర్శులు రవి,సాంబయ్య, రామచంద్రమూర్తి,సత్యనారాయణ చిట్టినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మా భూములను మాకు అప్పగించండీ

**- ప్రధాని నరేంద్ర మోడీకి అల్తాఫ్ రజా విజ్ఞప్తి**
**- వక్ఫ్ బోర్డును రద్దు చేస్తే ముతవల్లీలంతా కోటీశ్వరులే!**



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి):-** తమ భూములను తమకు ఇచ్చి కోటీశ్వరులను చేయాలని ప్రధాని నరేంద్ర మోడీకి ముస్లిం పర్సనల్ లా బోర్డు రాష్ట్ర అధ్యక్షుడు అల్తాఫ్ రజా విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన ఇక్కడి పాత్రికేయులతో మాట్లాడారు. వక్ఫ్ బోర్డును రద్దు చేస్తే వందల సంవత్సరాలుగా భూమి యజమానులుగా ఉన్న వంశపారంపర్య ముతవల్లీలంతా కోటీశ్వరులేనన్నారు. ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ మేలు చేసిందని ప్రధాని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలతో కోటీశ్వరులు, జమిందారులు, జాగీర్దారులు, ఖాజీలు, నవాబులుగా ఉన్న వారంతా ఫకీర్లు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పూర్వీకుల పేర్ల మీద ఉన్న విలువైన ఆస్తులను వక్ఫ్ బోర్డు ఆస్తిగా ఆ భూములకు రక్షణ కల్పిస్తామని మాయమాటలు చెప్పి బలవంతంగా 1962 గెజిట్ లో చేర్చారని చెప్పారు. అంతేకాకుండా ముస్లింలు అంటే నవాబులు అని ఈ ఆస్తులు చూపించి తమకు రిజర్వేషన్లు కూడా లేకుండా చేసింది కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలు మాత్రమేనని దుయ్యబట్టారు. వక్ఫ్ బోర్డు అంటే యజమాని కాదు అని, అన్యాక్రాంతం చేయకుండా ఉండేందుకు సూపరెజింగ్ అధారిటీ సంస్థ మాత్రమేనని, సుప్రీం పవర్ కానే కాదన్నారు. పది మంది ముతవల్లీలు కలిస్తే వక్ఫ్ బోర్డు వ్యవస్థ తయారైందని, వక్ఫ్ బోర్డు సంస్థలు రాకముందు టైటిల్ డీడ్ పాస్ పుస్తకాలు తమ పూర్వీకుల పేర్ల మీద ఉండేవని, ఇది ముమ్మాటికీ నిజం అన్నారు. వక్ఫ్ బోర్డు నిర్ణయంపై ప్రధాని నరేంద్ర మోడీ పునరాలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రాబోయే రోజుల్లో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్

## కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిశీలకుడు మొవ్వా మోహన రావు, జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి):-** రానున్న రోజుల్లో పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలా రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా ఎదుగుతుందని, అందుకు గ్రామ, మండల స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా పరిశీలకుడు, పీసీసీ ప్రధాన కార్యదర్శి మొవ్వా మోహన రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్ అన్నారు. కొండపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా సమావేశం కిరణ్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీని ప్రజలు నమ్మరన్నారు. రాహుల్ ను ప్రధానిని చేయడమే లక్ష్యంగా పార్టీని బతికించేందుకు మాజీ సీఎం రాజశేఖరరెడ్డి అనేక రకాల శ్రమలు పడ్డారన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ పాటు పడిందని చెప్పారు. సూపర్ సిక్స్ లో కూటమి ప్రభుత్వం ఫెయిల్ అయిందని, గత ప్రభుత్వాన్నే ఆదర్శంగా తీసుకుని పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల కమిటీలను నియమించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నందిగామ, జగ్గయ్యపేట ఇన్ చార్జిలు మంద వజ్రయ్య, కర్నాటి అప్పారావు, రేబాల మోహన రావు, పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాసు, నాయకులు బి.ప్రకాశరావు, జి.కృష్ణమోహన రావు, డీఎన్ఆర్, ఎస్.కె.ఖాజా, శ్రీనివాస్, అక్కల ప్రసాద్, చెరుకు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘీయులంతా ఐకమత్యంగా ఉండాలి- ఎమ్మెల్యే పితాని

## అంగరంగ వైభవంగా గౌడ సంక్షేమ సంఘ కార్తీక వన సమారాధన.





**మండవల్లి నవంబర్ 25 (వార్తా ప్రభ)** గౌడ సంఘీయులంతా ఐకమత్యంగా ఉండాలని,గౌడ సంఘం సంఘటితంగా వుంటూ సంఘాన్ని బలోపేతం చేసుకుంటే ఆర్థికంగా,సామాజికంగా ,రాజకీయంగా అభివృద్ధి చెందుతామని మాజీ మంత్రి,ఆచంట ఎమ్మెల్యే పితానిసత్య నారాయణ తెలిపారు. సోమవారం మండలంలోని భైరవపట్నం గ్రామం శోభనాద్రి పురఅగ్రహారం నందు శివాలయం ప్రాంగణంలో నిర్వహించిన 20వ కైకలూరు నియోజకవర్గ గౌడ సంక్షేమ సంఘ కార్తీక వన సమారాధన అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గౌడ సంఘ నాయకులు పోసిన చెంచు రామారావు,బొర్రా చలమయ్యలు సభా అధ్యక్షత వహించగా మాజీ మంత్రులు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ,జోగి రమేష్,పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి,మచిలీపట్నం ముడా చైర్మన్ మట్టా ప్రసాద్,రాష్ట్ర గౌడ సంఘ నాయకులు కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య)లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రథమంగా వన సమారాధన కమిటీ చైర్మన్ పడమట గణేష్ బాబు దంపతులు ఉదయం ఉసిరి చెట్టుకి, శివలింగానికి ప్రత్యేక పూజలు చేసారు. యువత బైక్ ర్యాలీతో డిజె స్టెప్పులతో ఊరేగింపుగా జై గౌడ జై జై గౌడ అంటూ నినాదాలు చేశారు. అనంతరం 5వేల మందికి వన సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ,కైకలూరు నియోజకవర్గంలో 25 వేల ఓట్ల జనాభా కలిగి ఉన్న గౌడ కులస్తులు ఎమ్మెల్యే అవ్వడం లేదన్నారు. పెడన లాంటి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సర్దార్ పాపన్న, గౌతు లచ్చన్నను యువత ఆదర్శంగా తీసుకుని అన్ని రంగాల్లో రాణించి దేశం గర్వించే స్థాయికి కులస్తులు ఎదగాలని సూచన చేశారు. అనంతరం 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ధాత మోదుగుమూడి మదన్ మోహన్ కుమార్తె ఉష శ్రీ,మణికంఠ పేర్ల మీద నగదు బహుమతి అందజేసి సత్కరించారు. సభాధ్యక్షులు పోసిన చెంచు రామారావు, బొర్రా చలమయ్యలు మాట్లాడుతూ వన సమారాధనలో పాల్గొని జయప్రదం చేసిన కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు,పరసా ఏడుకొండలు,వీర్రాజు, జాతీయ గౌడ సంఘ అధ్యక్షులు వట్టికూటి రామారావు, కైకలూరు నియోజకవర్గం గౌడ సంఘ అధ్యక్షులు పోలగాని నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లా శ్యామల రాజ్ గౌడ్, కట్టా వీర రాఘవులు, పామర్తి రాంబాబు, నితిన్ సామ్రాట్,దాసరి శ్రీనివాస్,మారగాని గణపతి, మోదుగుమూడి లక్ష్మయ్య,బొర్రా సత్యనారాయణ,వీరమల్లు మల్లేశ్వరరావు, కట్టానాని, సింహాద్రి హరీష్, బోలేం వెంకటేశ్వరరావు ,నారగాని లింగేశ్వరరావు,కైకలూరు, కలిదిండి,మండవల్లి, ముదినేపల్లి మండలాల అధ్యక్షులు కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

# జీవితాంతం నారా లోకేష్ టీం లోనే: మంత్రి వాసంశెట్టి సుభాష్

● జాతి కష్టాలు తీర్చేందుకు ఎస్ ఏఎఫ్ అండ యాశించవద్దు.. కష్టపడి సాధిద్దాం ● పార్టీలు చూడం.. కష్టాన్ని చూస్తాం ● నా జీవితం ప్రజాసేవకే అంకితం.. మీ మాటే శాసనం యువత చేతుల్లోనే భవిత ● రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్





**అమలాపురం,నవంబర్ 25 (వార్తాప్రభ) :** సుభాష్ అనే నేను.. జీవించి ఉన్నంతవరకు జాతిలో ఏ ఒక్కరికి కష్టం వచ్చినా అండగా ఉండి ఆదుకుంటానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ భరోసా నిచ్చారు. అమలాపురంలోని సత్తెమ్మ తల్లి ఆలయం ఆవంణలో జరిగిన ఉభయ తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజ వన కార్తీక సమారాధన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు రెండు రాష్ట్రాల్లో ఉన్న శెట్టిబలిజలను ఒకే వేదికగా తీసుకొచ్చి వారిలో ఐక్యత నింపే ఉద్దేశంతో,ఆత్మీయ కలయిక ఏర్పాటు చేశామన్నారు.తమ ఆహ్వానాన్ని మన్నించి లక్షలాదిగా తరలి వచ్చిన కుటుంబ సభ్యులను చూసి మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలు ఐక్యంగా ఉంటూ ఆర్థికంగా, సామాజికంగా,రాజకీయ చైతన్యం కలిగి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలకు అతీతంగా తరలి వచ్చిన అశేష జన సందోహంతో కోనసీమ జిల్లా కోలాహలంగా మారింది. యువత కేరింతలు, బాణా సంచాలతో సభా ప్రాంగణం అంతా పండుగ, జాతర వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మాపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెడితే జాతి సభ్యులు కొండంత అండగా నిలబడి ఓదార్పునిచ్చారన్నారు. మీ అండ, కొండంత బలం చూసి దిగివచ్చిన ప్రభుత్వం కేసులు నెత్తివేసింది అన్నారు. జాతి ప్రజలు శాసించే వారిగా ఉండాలి కానీ.. యాచించేవారిగా కాదన్నారు. అన్యాయంగా కేసుల్లో ఇరికించి బాధల్లో ఉన్న తన పక్షాన నిలబడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.మా కుటుంబంలో రాజకీయ పదవి ఇస్తామని గత ప్రభుత్వాలు మోసం చేశాయన్నారు. నా ఈ జీవితం ప్రజాసేవకేనని, ఈ అధికారం ప్రజల రుణం తీర్చుకునేందుకేనని అన్నారు. గత ప్రభుత్వంలో చాలా అక్రమ కేసులు బనాయించారని, దానివల్ల చాలా మానసికంగా కృంగిపోయామన్నారు. ఆ బాధ నుంచే ఆత్మీయ కలయిక, ఎస్ ఏఎఫ్ స్థాపన జరిగిందన్నారు. శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ (%బూాఖీ% ) స్థాపించి, వ్యక్తిగతంగా కోటి రూపాయలు నిధులు విరాళం ఇచ్చామన్నారు.ఎస్ ఎఎఫ్ నా మానస పుత్రిక అని,దాన్ని జాతి సభ్యులకు అంకితం ఇస్తున్నాను అన్నారు. తన తండ్రి వాసంశెట్టి సత్యంకు చెక్ పవర్ ఇస్తూ, జనవరి 2 న రిజిస్ట్రేషన్ చేయించి,ఆ కోటి రూపాయలు నిధులు కష్టాల్లో ఉన్న జాతి బిడ్డలను ఆదుకునేందుకు ఉపయోగిస్తామన్నారు. దానికోసం పదిమంది టీం సభ్యులను ఏర్పాటు చేసి విధివిధానాలు ప్రకటిస్తామన్నారు. సాధారణ కార్యకర్త నుంచి ఎమ్మెల్యే, మంత్రిగా నిలబెట్టిన రామచంద్రపురం నియోజవర్గం ప్రజలకు, రాష్ట్ర సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కు మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలియజేశారు.మంత్రి సుభాష్ మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా నేను మీ వెంటే ఉంటా.. మీ అందరి రుణం తీర్చుకుంటా.. మీలో ఒక్కడిగా ఉంటా.. అన్ని కులాలను కలుపుకుంటా...జాతి, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తా అంటూ నినదించారు.గత 15 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కష్టంలో ఎవరున్నా పార్టీ పరంగా కాకుండా మానవతా దృక్పథంతో సీఎం సహాయ నిధి నుండి, వ్యక్తిగతంగా ఆదుకుంటామన్నారు. తనను అణచివేసేందుకు కొన్ని రాజకీయ శక్తులు పనిచేసాయని,మీ అందరి ఆశీర్వాదం, సహకారంతో రాష్ట్ర క్యాబినెట్లో స్థానం దక్కిందన్నారు.భర్తను కోల్పోయి పిల్లలతో కష్టాల్లో ఉన్న మహిళలను ఆదుకునేందుకు ఎస్ ఏ ఎఫ్ ముందు ఉంటుందని,అలాగే వారితో ఎంఎస్ ఎంఇ ద్వారా చిన్నపాటి పరిశ్రమలు ఏర్పాటు చేసి జీవనోపాధి కల్పిస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా భారీ రాయితీలు ప్రకటించి సబ్సిడీలు అందిస్తుందన్నారు. బీసీల అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం 39 వేల కోట్లు కేటాయించిందని అన్నారు.బీసీల సామాజిక భద్రత కోసం బీసీల రక్షణ చట్టానికి ప్రణాళికలు జరుగుతున్నాయన్నారు. మద్యం షాపుల కేటాయింపుల్లో గీత కార్మికులకు 10 శాతం షాపులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశ భవిష్యత్తులో యువతే కీలకమని, వారు సన్మార్గంలో ఉండి జాతిని,సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఏ రంగంలో ముందుకెళ్లాలన్నా విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, జాతిలో చదువుకోలేని పేదవారికి సాప్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.శెట్టిబలిజ వన సమారాదనలు దుబాయ్,ముంబై, గుజరాత్,హైదరాబాద్ వంటి నగరాల్లో జరుపుకోవడం,జాతి సమైక్యతకు కృషి చేయడమే అన్నారు. అంతరిక్ష యానానికి కృషి చేస్తున్న జాతి ఆణిముత్యమైన దంగేటి జాహ్నవికు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అందేలా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఆత్మీయ సమారాధనకు అధ్యక్షత వహించిన మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తమ సహాయ, సహకారాలు ఉంటాయని ప్రకటించారు. తొలుత శెట్టిబలిజ జాతి పితామహుడు కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పూజా కార్యక్రమంతో ప్రారంభమైన ఈ ఆత్మీయ సమ్మేళనం ఆద్యాంతం కోలాహలంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ నాయకులు సంఘ నాయకులు ఎమ్మెల్సీ కూడిపూడి సూర్య నారాయణరావు, పెచ్చెట్టి చంద్రమౌళి, సివిల్ సప్లై డైరెక్టర్ కదలి ఈశ్వరి, శెట్టి బలిజ సంఘం డైరెక్టర్ డాక్టర్ చప్పిడి. వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి విజయలక్ష్మి, గుత్తుల సాయి, కట్ట మల్లేశ్వరరావు, చొల్లంగి వేణుగోపాల్,నురుకుర్తి వెంకటేశ్వర్లు,వాసంశెట్టి రాజేశ్వరరావు, పెంకె శ్రీనివాస బాబా, వాసంశెట్టి చినబాబు, మట్టపర్తి నాగేంద్ర,చొల్లగి వెంకటరమణ,వృత్తుల నాగేశ్వరరావు,రొంగల. శ్రీధర్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## పర్యావరణం పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



**కంకిపాడు,నవంబర్ 25 (వార్తాప్రభ) :** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎంపీపీ నెర్సు రాజ్యలక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన కంకిపాడు లోని వంగవీటి మోహన రంగా సర్కిల్ వద్ద దివంగత తుమ్మల ఆంజనేయులు తనయుడు డాక్టర్ తుమ్మల సాయి వెంకట మనోజ్ అందజేసిన మొక్కలను ఎంపీపీ, ఎన్ డి ఏ కుటమి నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారి మాట్లాడుతూ భావితరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ ఆస్పటల్ డాక్టర్ గాజుల శ్రీమన్నారాయణ, ఎన్ డి ఏ కుటమి నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, కొప్పరాజు సురేష్, ముప్పా రాజా, గోగినేని రమణ, బండి నంచారయ్య, కంచర్ల చిన్ని, పులి శ్రీను, రోహిణి, రాజా, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య డవలప్పర్స్ కార్యాలయంను ప్రారంభం



**కాకినాడ,నవంబర్ 25 (వార్తాప్రభ) :** ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి చే ప్రతిష్టాత్మక సంస్థ అయిన కాకినాడ ఆదిత్య డవలప్పర్స్ కార్యాలయంను ఆయన ప్రారంభించారు.లక్ష్మీ రాజ్యం మొదటి బ్రోచరును విడుదల చేశారు.ఎంతో మంది విద్యార్థులకు జ్ఞానాన్ని అందించి,వారి జీవితాలను తీర్చిదిద్దడంలో ఆదిత్య సంస్థ తోడ్పడిందని,దాని ప్రతిఫలంగా ఎంతో మంది దేశ విదేశాల్లో వారి వారి వృత్తులలో స్థిరపడడం మనసుకు తృప్తి కలిగిందని ఆయన తెలిపారు.ప్రతి ఒక్కరికి సొంతింటి కల ఉంటుందని అది సాకారం చేసుకోవడం అందరికీ సాధ్యపడడం లేదని అలాంటి వారికి అన్ని విధాలుగా అందుబాటులో ఉండే విధంగా వెంచర్ డెవలప్ చేసి అందించాలని వారి కలల సాకారం చేయడంలో కూడా సాయమందించాలని ప్రశాంత వాతావరణంలో పచ్చని వనాల మధ్య రణగొణ ధ్వనులు లేని చోట పెద్దాపురంలో ఆదిత్య గ్రీన్ సిటీ పేరుతో వెంచర్ ప్రారంభిస్తున్నట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ సంస్థ ప్రారంభోత్సవానికి ఆదిత్య యూనివర్సిటీ వైస్ చైర్మన్ నల్లమిల్లి సతీష్ రెడ్డి, నల్లమిల్లి భీమేశ్వర రెడ్డి, వీరభద్రా రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు బల్లిపర్రు లో రాజ్యాంగ ఆమోదం దినోత్సవం

● హాజరు కానున్న ఉప్పాల రాము



**పెడన,నవంబర్ 25 (వార్తాప్రభ) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం నాడు రాజ్యాంగ ఆమోద దినోత్సవం జరుపనున్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం వైసిపి ఇన్చార్జి ఉప్పాల రాము హాజరుకానున్నారు. రాము అధ్యక్షతన 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా ఉదయం 9 గంటలకు పెడన మండలం బల్లిపర్రు గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించ నున్నారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనవలసిందిగా వైసిపి కార్యాలయం నుంచి విజ్ఞప్తి చేసారు.

## మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అండతోనే నా షాప్ ను కూల్చేశారు : మాదాల శ్రీనివాసరావు



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 25 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం తిప్పనగుంట పి ఎ సి ఎస్ మాజీ అధ్యక్షుడు మాదాల శ్రీనివాసరావు కు చెందిన ఆరుగోలను గ్రామం లోని ఎరువుల షాపును గతంలో దుర్మార్గంగా కూల్చివేసిన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్, ఆనాటి ఎం ఆర్ ఓ నరసింహారావు, ఆరుగొలను, తిప్పనగుంట నాయకులపై హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ లో కేసు చేశారు. ఈ విషయమై మండల తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఆరుగోలను గ్రామంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, సెక్రెటరీ పుట్టా సురేష్, మండల తెలుగు రైతు మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి రాజేష్ మాట్లాడుతూ మాదాల శ్రీనివాసరావు కు చెందిన ఎరువుల షాపును దుర్మార్గంగా కూల్చివేసిన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ఆదేశాల మేరకు ఎం ఆర్ ఓ నరసింహారావు , రెవిన్యూ సిబ్బంది, పోలీసులు దగ్గరుండి దారుణంగా కూల్చివేశారని పేర్కొన్నారు. మాదాల శ్రీనివాసరావు కు ఒక కోటి రూపాయలు నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రస్తుతం కేసు నమోదు చేసిన పోలీసులు వారిపై ఖఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎరువుల షాపు లో ఉన్న ఎరువులను ఎత్తుకుపోయారని, పడగొట్టిన వేస్ట్ ను కూడా అమ్ముకున్నారని సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు తుమ్మల బ్రహ్మాజీ అన్నారు. బాధితుడు , పి ఎ సి ఎస్ మాజీ అధ్యక్షుడు, తెలుగు దేశం నాయకుడు మాదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తనకు జరిగిన అన్యాయం పట్ల తాను ఆనాడు కేసు కూడా పెట్టలేని పరిస్తితి ఏర్పడిందని, నా షాప్ కూల్చి వేయటం వెనక పార్టీ మారకపోవటమేనని చెప్పారు. కూల్చి వేయటమే కాకుండా ఎరువుల బస్తాలు సైతం దోసుకుపోయారని అన్నారు. నా షాప్ కి ఇరువైపులా ఇళ్లు ఉన్నాయని వాటి జోలికి పోలేదని నాపై కక్ష కట్టి ఈ దురాగతానికి పాల్పడ్డారని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మాదాల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు నాయకులు , మొవ్వా వేణు తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ నెల ప్రారంభం - ప్రత్యేక ప్రార్థనలు జరిపిన పాస్టర్ స్పర్జన్



**కృత్తివెన్ను,నవంబర్ 25 (వార్తాప్రభ) :** సోమవారం నుంచి క్రిస్మస్ నెల ప్రారంభమైన సందర్భంగా మండలంలో గల క్రైస్తవ ప్రార్థన మందిరాలను విద్యుత్ కాంతులతో క్రైస్తవులు అందంగా అలంకరించారు. తెల్లవారుజామున కోమళ్ళ పూడి ప్యారిస్ పాస్టర్ ఎం స్పర్జన్ కుమార్ సీతనపల్లి సి.ఎస్.ఐ పరిశుద్ధ స్తెఫన్ దేవాలయంలో ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. ఆరాధనలో పాల్గొన్న ఆయన వాక్య సందేశం ఇస్తూ క్రిస్మస్ అంటే గృహాలను అలంకరించటం గృహాలపై క్రిస్మస్ స్టార్ లు గృహాలు ముందు క్రిస్మస్ చెట్ల ను ఉంచటం కాదని క్రీస్తుని ఆరాధించి ఆయనను హృదయంలోనికి ఆహ్వానించటమేనని సందేశం ఇచ్చారు. క్రైస్తవ్యం అంటే నిజానికి మతమే కాదని.. విరిగినలిగిన హృదయాలను రక్షించి పాపపు బంధకాలలో కొట్టుమిట్టాడుతున్న వారికి రక్షణ మార్గం చూపేదే నిజమైన క్రైస్తవ్యం అని అందుకోసం ఏసుక్రీస్తు తాను జీవించి చూపిన బాటలో నడవడమే క్రైస్తవ్యం అని పరమత సహనాన్ని చూపించడమే నిజమైన క్రైస్తవ్యం అని సందేశం ఇచ్చారు. ప్రతి విశ్వాసి దేశ మరియు రాష్ట్ర పాలన చేస్తున్న నాయకుల కోసం ప్రార్థిస్తూ ఉండాలని కోరారు. ప్రజలందరూ నిత్యం సుఖశాంతులతో జీవించాలని ప్రార్థించారు. ప్రస్తుతం ప్రపంచంలోని పలు దేశాలలో యుద్ధ వాతావరణం నెలకొని ఉందని యుద్ధాలు తొలగి పోయి శాంతి నెలకొనే మంచి రోజులు రావాలని ఆకాంక్షించారు. క్రీస్తును వెంబడించే వారు లోకానికి మాదిరిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీతనపల్లి సంఘ పెద్దలు సంఘవిశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ. యన్. టి. యు. సి సెంట్రల్ సెక్రటర్ గా ఎన్నికైన రామారావు

● ఘనంగా సన్మానించిన శాసన సభ్యులు మట్టా రాఘమయిదయానంద్.



**సత్తుపల్లి,నవంబర్ 25 (వార్తాప్రభ) :** జే. వి. ఆర్ ఓసీ ఐ. యన్. టి. యు. సి పిట్ సెక్రటరీ గా చేస్తున్న నీలపాల రామారావు యూనియన్ పరంగా చేసిన కృషి ని గుర్తించి ఐ. యన్. టి. యు. సి సెంట్రల్ కమిటీలో "సెంట్రల్ సెక్రటరీ" గా స్థానం కల్పియటం జరిగింది. సెంట్రల్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భం గా సత్తుపల్లి శాసన సభ్యులు మట్టారాగమయి దయానంద్ ఆశీస్సులతో పివియన్ కాలనీ వాసులు అందరూ కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమనికి విశిష్ట అతిథి గా మాజీ మున్సిపల్ చైర్మన్ దొడ్డాకుల స్వాతి గోపాలరావు పాల్గొని వారు కూడా సన్మానం చేయటం జరిగింది. ఈ సందర్భం గా రామారావు మాట్లాడుతూ నాపై నమ్మకం తో ఈ యొక్క సెంట్రల్ సెక్రటరీ పదవి ఇచ్చినందుకు ఐ. యన్. టి. యు. సి జనక్ ప్రసాద్ సెక్రటరీ జనరల్, మినిమం వెజ్ బోర్డు మెంబర్, త్యాగరాజన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, ఆల్బర్ట్ జనరల్ సెక్రటరీ, రజాక్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కు ధన్యవాదములు తెలియచేయండం జరిగింది. సన్మానించిన చేసినందుకు పీవీయన్ కాలనీ యాదవ సోదరులు అందరికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా ఎన్నికైన గాదె చెన్నారావు ని సన్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, పీవీయన్ కాలనీ వాసులు యాదవులు కోటేశ్వరరావు, మురళి కృష్ణ, రత్నకుమార్, కొమరయ్య, గుడిచుట్లా శ్రీకాంత్, పి . శ్రీకాంత్,గణేష్, మహేష్,రాజ్ కుమార్, పచ్చిపాల శ్రీను, ఆర్ . శ్రీను,రాహుల్, బాలకృష్ణ, రాము, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## 26న మండల కేంద్రాల్లో జరిగే ర్యాలీ, సభ లను జయప్రదం చేయండి.... ప్రజా సంఘాల పిలుపు...



**కోడూరు,నవంబర్ 25 (వార్తాప్రభ) :** అఖిలపక్ష టియు, సంయుక్త కిసాన్ మోర్చా సంఘాలు ఆధ్వర్యంలో ఈనెల 26న జరిగే ర్యాలీ సభలను జయప్రదం చేయండి అని కోడూరు మండలం ప్రజాసంఘాలు పిలుపునిచ్చాయి. ఆదివారం కోడూరులోని ప్రధాన సెంటర్లో వర్తక షాపులలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు పోలబత్తిన మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ నిలిపివేయాలని కనీస వేతనం 26 వేలు నిర్ణయించి అమలు చేయాలన్నారు. నూతన పెన్షన్ స్కీం రద్దు చేయాలని పాత పెన్షన్ పథకం పునరుద్ధరణ చేయాలని కనీస ఈపీఎస్ పెన్షన్ 9 వేలు ఇవ్వాలన్నారు. ప్రజా పంపిణీ పథకాన్ని ఆహార భద్రత కల్పించాలన్నారు. ఉపాధి హామీ పనులకు రోజుకు 600 వేతనం ఇచ్చి 200 రోజులు పని దినాలు కల్పించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం నాయకులు కోపనాతి తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమతా సైనిక్ దళ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభ



**కంచికచర్ల,నవంబర్ 25 (వార్తాప్రభ) :** విజయవాడ గాంధీ నగర్ లోని ప్రెస్ క్లబ్ లో సమతా సైనిక్ దళ్ శతాబ్ది ఉత్సవాలు రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభ ది 26. 11.2024 మంగళవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్న మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి మరియు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య విచ్చేయుచున్నారు.ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన రాజకీయ సామాజిక సేవ కళా రంగము,పత్రికా రంగము, న్యాయ విభాగము, మొదలగు వివిధ రంగములకు చెందిన ప్రముఖులకు సన్మానం చేయుట జరుగుతున్నది.ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళిత ప్రజాసంఘాలు వారు విరివిగా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా సమత సైనిక్ దళ్ శతాబ్ది ఉత్సవ రాష్ట్ర ఆర్గనైజర్ జల్లి కార్ల మార్క్స్ మరియు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి మంద పుల్లమ్మ (వసంత)ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయవలసిందిగా ఆహ్వానిస్తూ కోరుచున్నాము.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు పెద్ద ఎత్తున చేపట్టండి

● సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించాలి ● ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 25 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ దిశ నిర్దేశంతో గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో ఈరోజు సాయంత్రం బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించి ఆన్ లైన్ లో సభ్యత్వాలను సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోవటం ద్వారా కలిగే ఉపయోగాలను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు వివరించాలని టి.డి.పి సభ్యత్వం పొందాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ద్వారా పార్టీ సంక్షేమ విభాగంనుండి కార్యకర్తకు 5 లక్షలు ప్రమాదభీమా వర్తిస్తుందని, కార్యకర్తలు, కుటుంబాలలో విద్యార్థులకు చదువుకు ఆర్థిక సహాయం అందిస్తుందని, వారి కుటుంబ సభ్యుల ఉపాధికి సహకారం అందిస్తుందని పార్టీ ఎంపవర్మెంట్ విభాగం ద్వారా నైపుణ్య శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. కార్యకర్తలు లేదా వారి కుటుంబ సభ్యులు అనారోగ్యం పాలైతే చికిత్సకు ఆర్థిక సహాయం అందుతుందని సహజమరణం చెందిన వారికి మట్టిఖర్చులకు తక్షణమే రు.10,000 కుటుంబ సభ్యులకు అందజేయటం జరుగుతుందని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే తెలుగుజాతికి సేవ చేసినట్లుగా భావించాలని పార్టీ తమకేం చేస్తుందో అనేదానికంటే పార్టీకి మనమేం చేస్తున్నామని ఆలోచించాలన్నారు.

## ఈడుపుగల్లులో టిడిపి సభ్యత్వం నమోదు



**కంకిపాడు,నవంబర్ 25 (వార్తాప్రభ) :** మండలంలోని ఈడుపుగల్లు గ్రామంలో పెనమలూరు నియోజకవర్గం శాసనసభ్యులు బోడె ప్రసాద్ పిలుపుమేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవినేని రాజా ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ వర్తిస్తుందని. ప్రమాదంలో చనిపోయిన వ్యక్తి ఐదు లక్షలు, అనారోగ్య కారణంతో చనిపోయిన వ్యక్తికి మట్టి ఖర్చులు ఇన్సూరెన్స్ ద్వారా వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందిపాటి ఇంద్రాణి, టిడిపి నాయకులు షఖర్, మాబు సుభాని, కరీముల్లా, వెనిగల రమేష్, సుంకర రమేష్, మస్తాన్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాధనకు కృషి- జిల్లా కలెక్టరు షణ్మోహన్

**కాకినాడ,నవంబర్ 25 (వార్తాప్రభ) :** బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం ఈనెల 27న బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని,ఈ కార్యక్రమం కింద జిల్లా అంతట ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసేలా చూడాలని జిల్లా కలెక్టరు షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేటులో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న బాల్య వివాహ ముక్తభారత్ కార్యక్రమానికి సంబంధించి జిల్లా కలెక్టరు షణ్మోహన్..జేసీ రాహుల్ మీనా, డీఆర్వో జె.వెంకటరావు, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ తదితర అధికారులతో కలిసి జిల్లా అధికారులందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 27 ప్రారభంమై డిసెంబర్10 వరకు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం కింద బాల్య వివాహాల నిర్మూలన, బాలల విద్య వంటి అంశాలపై వివిధ అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

